ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial — 74083 Office — 72244
LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL
ఉదయం** Regd. A-389

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111 211

నంపుటి 5 : సంచిక 290 ★ సికిందరాబాద్ 23-7-1965 శుక్రవారం ★ 6 పేజీలు : 7 పైసలు

ఆంధ్రభూమి చందారేటు

	సెలంటు ద్వారా రు.	కొరియరు ద్వారా రు.	పోస్టు ద్వారా రు.
సంవత్సరానికి	30.60	30.00	38.00
అర సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్లాసిఫైడ్ 99 అంకెవరకు కాలం అంకెకు 4.00
కంట్రాక్టు 100 అంకెలు 12 నెలలకు " 3.00
కంపెనీ, బండ్లు, కోర్టు నోటీసులు " 6.00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు " 4.00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజర్, ఆంధ్రభూమి, సికింద్రాబాద్ (బం.ఎ) వివరాలకు

వచ్చే ఆగస్టు 15వ తేదీలోగా దీర్ఘకాల ఆహార విధానం ప్రకటన

కొత్త కార్యక్రమాన్ని రూపొందించడానికి ముఖ్యమంత్రులు సభ్యులుగా కమిటీ ఏర్పాటు

సమస్య పరిష్కారానికి జాతీయదృక్పథం అవసరమని ప్రధాని లాల్ బహాదుర్ సూచన

బెంగుళూరు, జూలై 22

దేశంలోని ఆహార విధానానికి సంబంధించిన వివిధ అంశాలను నేడు ఇక్కడ జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో వాలుగు గంటలసేపు చర్చించిన తరువాత కాలపరిమితిని నిర్ణయించిన దీర్ఘకాలిక విధానాన్ని రూపొందించడానికి ఏడుగురు ముఖ్యమంత్రులు సభ్యులుగాగల ఒక కమిటీని నియమించారు.

ఈ కమిటీలో మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మద్రాస్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉన్నారు.

ఈ కమిటీ జూలై 31 ఆగస్టు 1వ తేదీలలో ఢిల్లీలో సమావేశమై ఆహారవిధానానికి తుదిరూప నిర్ణయంచేస్తుంది అటు తరువాత తుదిరూప నిర్ణయం చేసిన విధానాన్ని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు దీనిని గురించి వారి అభిప్రాయాలను తెలుసుకోవడానికివంపుతారు. ఆగస్టు మాసారంభంలో ఢిల్లీలో జరిగే మరొక ముఖ్యమంత్రుల సమావేశంలో అంతిమ నిర్ణయం చేస్తారు.

కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం పత్రికా ప్రతినిధులసమావేశంలో ఈ సమావేశాల గురించి ప్రస్తావిస్తూ ఆగస్టు 15 వ తేదీలోపల సూచిత విధానాన్ని ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు.

ముఖ్యమంత్రుల కమిటీలో సంబంధంగల కేంద్ర ఆహార శాఖ మంత్రి ప్లానింగు కమిషన్ సభ్యుడుగా కూడా ఉన్నారు. ఆయన కేంద్ర ఆర్థికమంత్రిత్వ శాఖ ప్రతినిధి.

ముఖ్యమంత్రుల సమావేశానికి ప్రధాని ప్రారంభం

ఆహార సమస్యను జాతీయ దృక్పథంతో పరిష్కరించాలని ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి నేడు ఇక్కడ జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

దేశంలో ఏ శాఖగా ఉన్నా కొన్ని

(మిగతా 8వ పేజీలో)

బెంగుళూరులో నిషేధాజ్ఞలు

బెంగుళూరు, జూలై 22 (యు ఎస్.ఐ)

గోవా సమస్యపై ఉధృతమైన ఉద్రిక్తతలను పురస్కరించుకొని ముఖ్యంగా ఈనెల 24వ తేదీ హైదరాబాద్ బహిరంగ సభలపై సమావేశాలపై నిర్ణయం ఫలితంగా నిషేధాజ్ఞలు జారీ చేస్తున్నట్లు బెంగుళూరు నగరంలో అమలులో ఉన్నట్టు పోలీసు కమిషనర్ నగరంలో బారికేడ్లు పెట్టి నిషేధాజ్ఞలు జారీచేస్తున్నారు.

మైసూరు పోలీసు చట్టం 81, 83వ సెక్షన్ కింద కమిషనర్ జారీచేసిన ఉత్తర్వులు ప్రకారం, అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు జరగరాదనీ, జనం గుమికూడరాదని నిషేధించారు.

పోలీసు కమిషనర్ ఉత్తర్వు ఫలితంగా, పోలీసు అధికారుల అనుమతితో ఎ.ఐ.సి.సి. మహాసభలు జరుగుతాయి.

ప్రధాని శాస్త్రికి సన్మాన కార్యక్రమాల రద్దు

కాంగ్రెస్ హైకమాండ్ సభ్యులకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరపడానికి ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా చేయడం ఇప్పుడు పూర్తయింది. ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రిని, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ మధ్యప్రదేశ్‌లో పర్యటించడానికి సంకల్పించిన కార్యక్రమాలన్నిటినీ రద్దు చేయడం జరిగింది.

శ్రీ శాస్త్రి, శ్రీ కామరాజ్ నేడు ఇక్కడకు వచ్చిన సందర్భంలో విమానాశ్రయంలో పెక్కుమంది కాంగ్రెస్‌వాదులు ఘనస్వాగతం చెప్పారు. అయితే వాయకులు విమానాశ్రయం నుండి నగరంలోకి రావడంలో వారి మోటారుకారు సాధారణంగా ఇట్టివంద్భాలలోవలె నిదానంగా వయనించకుండా మామూలు వేగంతో వెళ్ళింది. ప్రతిపక్షాలు ప్రదర్శనలు జరపడానికి అవకాశం లేకుండా నివారించడమే ఈ చర్య ఉద్దేశం.

కేంద్ర రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న కొత్త రైల్వే మండలం కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసిన దృశ్యం

రెండేళ్లలో మరో రైల్వే మండలం ఏర్పాటు

మంత్రి పాటిల్ ప్రకటన: సౌత్ సెంట్రల్ జోన్ కేంద్ర కార్యాలయ భవనాలకు శంకుస్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22

త్వరలో ఏర్పాటు చేయబోయే సౌత్-సెంట్రల్ రైల్వేమండలం కాక రాగల రెండు సంవత్సరాలలోను మరో నూతన రైల్వే మండలాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్టు రైల్వేల మంత్రిశ్రీ ఎస్. కె పాటిల్ నేడిక్కడ వెల్లడించారు.

నాగార్జునసాగర్ మీదుగా ఒంగోలు నుండి సికిందరాబాద్‌కు నూతన రైల్వే మార్గం నిర్మాణంపై త్వరలో సర్వే జరిపించడం జరుగుతుందంటూ అంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి చేసిన ప్రకటనను శ్రీ పాటిల్ ధృవపరిచారు.

ఈ నూతన రైల్వే మార్గం నిర్మాణం పూర్తి కావడంతో విజయవాడ మీదుగా ఒంగోలు సికిందరాబాద్‌ల మధ్యగల దూరంలో కనీసం 100 మైళ్ళ దూరం తగ్గుతుంది.

నూతనభవనాలకు శంకుస్థాపన

సికిందరాబాద్ ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేయబోయే సౌత్-సెంట్రల్ రైల్వే కార్యాలయ భవనాలకు శ్రీ పాటిల్ నేటి ఉదయం శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికి 90 లక్షలు వ్యయమవుతుందని అంచనా వేశారు.

పరిపాలనా సౌలభ్యం కోసమే యీ నూతన రైల్వే మండలాన్ని ఏర్పాటు చేస్తున్నామనీ, కొత్త రైల్వే మండలాలను ఏర్పాటు చేయడంలో తమకు మరే ఇతర ఉద్దేశ్యమూ లేదని శ్రీ పాటిల్ అన్నారు.

నూతన రైల్వే మండలానికి ప్రారంభోత్సవం చేయడంలో జాప్యం జరుగబోదని శ్రీ పాటిల్ హామీ ఇచ్చారు. కొత్త మండలం ఏర్పాటుకు సంబంధించిన పనులు పూర్తయిన తరువాత ప్రారంభోత్సవానికి ఒక్క రోజు కూడా ఆలస్యం చెయ్యమని అన్నారు. ఎనిమిదవ రైల్వే మండలం తొందరలో ఏర్పాటు చెయ్యడంవల్ల చిక్కులు ఎదుర్కోవలసి వచ్చినదని, అందువల్ల రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పనిని త్వరలో పూర్తి చెయ్యడానికి కృషిచేస్తున్నామని శ్రీ పాటిల్ చెప్పారు.

ప్రతిభాషా రాష్ట్రానికి ఒక రైల్వే మండలాన్ని ఏర్పాటుచేయడం సాధ్యం కాదని మంత్రి అన్నారు. కొత్తరైల్వే మండలాల ఏర్పాటుకు పరిపాలనా సౌలభ్యమే ప్రధాన లక్ష్యంగా ఉండాలనే ముఖ్యమంత్రి మాటతో ఆయన అంగీకరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆరు రైల్వే మండలాలను ఏర్పాటు చేయడం జరిగినది.

రైల్వేల అభివృద్ధి దృష్ట్యా పెరిగిన పనిని వత్తిడిని తట్టుకోడానికై మరో రెండు రైల్వే మండలాలను ఏర్పాటు చేయడం జరిగినది.

వచ్చే రెండు సంవత్సరాలలో ఏర్పాటు చేయబోయే పదవ రైల్వే మండలం ప్రధాన కేంద్రం రైపూర్‌లో కాని, అజ్మీర్ లో కాని ఏర్పాటు చేయడం జరుగుతుందని శ్రీ పాటిల్ చెప్పినట్టు యు.ఎస్.ఐ విలేఖరి పేర్కొన్నారు. ప్రస్తుతపు ఉత్తర-పశ్చిమ రైల్వే మండలాల నుండి యీ కొత్త రైల్వే మండలాన్ని సృష్టిస్తారు.

భవన శంకుస్థాపన సందర్భంలో ప్రసంగించినప్పుడు శ్రీ పాటిల్ పదవ రైల్వే మండలం ఏర్పాటు చేయగలమని మాత్రమే చెప్పారు.

ప్రపంచంలో ప్రథమస్థానం

భారత రైల్వేలు ప్రస్తుతం ప్రపంచంలో ద్వితీయ స్థానాన్ని ఆక్రమించాయని. రాగల 25 సంవత్సరాలలోను ప్రథమస్థానాన్ని అందుకోగలదని శ్రీ పాటిల్ అన్నారు. దేశంలో ప్రస్తుతం 60 వేల కిలో మీటర్ల రైల్వేమార్గం ఉన్నది.

రాగల 25 సంవత్సరాలలో ప్రయాణికుల సంఖ్య కూడా బాగా పెరుగగలదని ఆయన అన్నారు ప్రభుత్వ రంగంలోని ఇతరసంస్థలకన్నా రైల్వే లద్వారా ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం వస్తున్నదని. ప్రజల అవసరాలకు తగిన సౌకర్యాలు కల్పించడానికై రైల్వేలు కృషిచేస్తున్నాయి.

గత 15 సంవత్సరాలలోను ఆంధ్రప్రదేశ్ సాధించిన పురో

(మిగతా 8వ పేజీలో)

కొసిగిన్, ఒబోటేచర్చలు

మాస్కో, జూలై 22 (ఎ పి)

అగాంతా వ్యవధాని డాక్టర్ ఎమిల్టన్ ఒబోటే నేడు సోవియట్ ప్రధాని కొసిగిన్‌ను కలుసుకునిచర్చలు జరిపారు.

బెంగుళూర్‌లో శాస్త్రి ఊరేగింపు రద్దు

గోవాసమస్య ప్రధానికివ్యతిరేకంగాప్రదర్శనలు: పోలీసుల లాఠీ చార్జీ

బెంగుళూరు, జూలై 22 (యు ఎస్. ఐ)

ఎఐసిసి సమావేశంలో పాల్గొనడానికి నేడిక్కడికివచ్చిన ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రికి ఒకవంక ఘనమైన స్వాగతం లభించగా, మరో వంక వ్యతిరేక ప్రదర్శనలు ఎదురైనాయి.

గోవా సమస్యను పురస్కరించుకొని ఆవేశ పూరితులై ఉన్న నగర ప్రజలు "శాస్త్రి తిరిగి వెళ్ళాలి" "శాస్త్రి డౌన్ డౌన్" అని నినాదాలు చేశారు. విమానాశ్రయంనుండి శాస్త్రి కారులోకి రావడంతోనే సుమారు 100 మంది డి ఎమ్ కె. కార్యకర్తలు పల్లకెండాలతో ఎదురైనారు. వారు కూడా నినాదాలు చేశారు

మమూరు రెండు వేల మంది పల్లకెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ ప్రధాని శాస్త్రి కారుకు అడ్డగించిన సందర్భంలో పోలీసులు ప్రదర్శకులపై స్వల్పంగా లాఠీ ఛార్జి జరిపారు. ఈ ప్రదర్శకులలో చాలా

(మిగతా 8వ పేజీలో)

కామరాజ్‌కు ఘనస్వాగతం

బెంగుళూరు జూలై 22 (యు ఎస్.ఐ-పి.టి.ఐ)

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్, ఎ ఐ సి సి మహాసభలకు అధ్యక్షత వహించడానికి నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చినప్పుడు ఘనస్వాగతం చెప్పారు.

ఏ.ఐ.సి.సి. అధ్యక్షుడు ఎ. అ. సి. సి మహాసభల ఆహ్వాన సంఘాధ్యక్షుడు అయిన శ్రీ మహమ్మద్ అలీ, ప్రదేశ్ కాంగ్రెస్‌కుచెందిన ఇతర ప్రముఖులు

(మిగతా 8వ పేజీలో)

పోలీసుల అనుమతితో ఎ.ఐ.సి.సి. సభలు

బెంగుళూరు, జూలై 22

పోలీసు కమిషనర్ బెంగుళూరులో నిషేధాజ్ఞలు అమలు పరచిన ఫలితంగా, ఎ.ఐ.సి.సి. మహాసభలు పోలీసు అధికారుల అనుమతితో జరగడం స్వాతంత్ర్యానంతరం బహుశా ఇదే మొదటి సారి.

200 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఉద్యానవనం మధ్యలో టివ్వులర్ నిర్మించిన గ్లాస్‌హౌస్‌లో ఎ.ఐ.సి.సి. మహాసభలు జరుగుతాయి.

ఈ భవనంలో ప్రతి సంవత్సరం వసంతకాలంలో పుష్ప ప్రదర్శనం ఏర్పాటు చేస్తుంటారు. బెంగుళూరు సందర్శించిన విదేశ ప్రముఖులకు పౌర సన్మానం జరపడానికి కూడా ఈ భవనాన్ని ఉపయోగిస్తుంటారు.

* * *

జెలిగేట్లు బసచేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోను, అగ్రనాయకులు చేసిన చోట సాధారణంగా ఒకే ఒక ప్రశ్న సర్వత్రా వినబడుతున్నది. గోవా భవిష్యత్తు ఏమి కానున్నదన్న దే ఆ ప్రశ్న.

* * *

దేశం వివిధ ప్రాంతాలకు చెందిన అగ్రనాయకుల రాకపట్ల నగరంలో ఆనందోత్సాహాలు ద్యోతకం కాలేదు. గోవాపై కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు గైకొన్న నిర్ణయం మైసూరు ప్రజలలో ఆగ్రహానికి కారణం కావడమే దీనికి కారణం.

కన్సర్వేటివ్ పార్టీ నాయకత్వానికి హ్యూమ్ రాజీనామా

లండన్, జూలై 22 (రాయిటర్)

బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ నాయకత్వ పదవికి తాను రాజీనామా చేసినట్టు సర్ అలెగ్జాండర్ హ్యూమ్ నేటి రాత్రి ప్రకటించారు.

హ్యూమ్‌స్థానానికి కొత్త నాయకుని ఎన్నుకొనడానికి వచ్చే మంగళవారంనాడు ఎన్నిక జరుగుతుంది. అంతవరకూ పార్టీ నాయకుడుగా హ్యూమ్ కొనసాగుతారు.

పార్లమెంటరీ కన్సర్వేటివ్ పార్టీ సభ్యులు యావన్మందికల పార్టీ కమిటీ సమావేశంలో హ్యూమ్‌తమ నిర్ణయాన్ని ప్రకటించారు.

కామన్స్ సభ సభ్యుడుగా మాత్రం కొనసాగాలని హ్యూమ్ భావిస్తున్నారు

ఫ్రాన్స్‌కు అమెరికా క్షమాపణ

పారిస్, జూలై 22 (ఎ ఎఫ్ పి.)

ఫ్రాన్స్‌కుచెందిన రహస్య అణ్వస్త్ర కేంద్రంపై గత శుక్రవారంనాడు అమెరికా గూఢచారి విమానం విహరించి ఫొటోలుతీసిన సంఘటనపై ఫ్రాన్స్‌కు అమెరికా నేడు క్షమాపణ చెప్పుకున్నది.

మామూలు శిక్షణ కార్యక్రమంలో భాగంగ ఆదివారం ఆకస్మాత్తుగా వెళ్ళి ఫొటోలు తీసినదనీ ఈ పొరపాటుకు తమ ప్రభుత్వం చింతిస్తున్నదనీ ఫ్రెంచి విదేశాంగ శాఖకు అమెరికా రాయబార కార్యాలయంలోనిఅధికారిమెక్ బ్రైడ్ తెలిపారు

బి. జి. చిమల్గి అండ్ కో
గాలీగూడ—ఫోన్ : 43501 — హైదరాబాద్-12
(పునర్నిర్మించిన షో రూము)
వారు
Metz-Radio
SANYO ట్రాన్సిస్టర్లకు
అనుమతి పొందిన డీలర్లుగా నియమించబడినారని ప్రకటించడానికి సంతోషిస్తున్నాము.
మెట్జ్ రేడియోలకు ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు :
చిమల్గి రేడియోస్
ఆబిడ్ రోడ్—ఫోన్ : 25768 — హైదరాబాద్
గమనిక : అన్ని రకములైన ఫొటో గూడ్సుకు, మాతో సంప్రదించండి

ధూమపానమునకు, బహుళీకరించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా



పనామా
ప్రత్యేకతతో చేయువారు,
గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి . 56
ఇవి చివరి పీల్చువరకూ మంచివి
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
Chetana' Advtg.

పంచాంగం

శుక్రవారం, 23 జూలై, 65

వ్యక్తిత్రి చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర ఆషాఢ కృష్ణ నవమి ఉదయం గం॥ 10-34 నిం॥ వరకు. తదు॥ శు॥ దశమి. భరణి మధ్యాహ్నం గం॥ 12-51 నిం॥ వరకు. తదుపరి కృత్తిక కృష్ణం రాత్రి గం॥ 1-39 నిం॥ నుండి గం॥ 8-08 నిం॥ వరకు

ఉదయము వివాహాదులకుగాని అనుకూలముగాదు. మధ్యాహ్న పాయం సమయములు సంగీత, నాటక, చలన చిత్రరంగ సంబంధ విషయములకు బంధు మిత్రుల మండి సహాయపేక్షకు, బహిరంగ సభలకు, వ్యవసాయ సంబంధ విషయములకు శుభము.

వ్యాపారరంగం: బంగారము, వెండి, స్టాకులు, షేర్లుధర హెచ్చును. నూనెలు, నూనెగింజలు ధరతగ్గును. వ్రత్తి, ఇనప సామాన్ల ధర యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, 23 జూలై 65

"ఆహార రాజకీయాలు"

"పరమురు రాజకీయాలు" అనేవి ఎంత బలవత్తరమైనవో, అంతకన్న బలవత్తరమైనవి "ఆహారరాజకీయాలు" అని పశ్చిమదేశాలు అనుభవపూర్వకంగా తెలుసుకున్నాయి. అందువల్ల ఎట్టి పరిస్థితులలోనూ ఆహార సమస్యను వాళ్లు చులకనగా తీసుకోరు. అన్నిటికన్నా ఎక్కువ ప్రాముఖ్యమిచ్చి వెయ్యి కళ్లతో కనిపెడతారు. రొట్టె ఖరీదు ఒక పెన్నీ హెచ్చినా బ్రిటనులో బ్రహ్మాండమైన అలజడి రేగుతుంది. మాంసం, వెన్న మొదలైనవాటి ఖరీదు ఒక పెన్నీయైనా సరే పెంచేముందు బ్రిటన్‌లోని పాలకవర్గం, వ్యాపారవర్గం ఒకటికి పదిసార్లు ఆలోచిస్తాయి. పెంచవలసిన అగత్యం ఎందుకేర్పడిందో వివరాలతోసహా సవిస్తరంగా ప్రజలకు ముందుగా తెలియచేస్తారు.

ఇక్కడోక విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఆహార వస్తువుల ఉత్పత్తిలో మనవలెనే బ్రిటన్ కూడా స్వయం సమృద్ధంకాదు. దిగుమతులపై ఆధారపడుతుంది. ఐతే పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశంకనక, చేరువనే ఉన్న యూరప్ దేశాల నుండి దిగుమతి చేసుకోవచ్చును గనక, మనవలె బ్రిటన్ కష్టపడడం లేదు. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా దేశాలనుండి సమృద్ధిగా మాంసం దిగుమతిచేసుకుంటుంది.

మనం పారిశ్రామికంగా వెనుకబడి ఉన్నాము. ముడి సరుకులను ఎగుమతులు చేసుకుని శాలక్షేపంచేసే నీతిలోనే ఉన్నాము. దిగుమతులు చేసుకోవలసిన వస్తువులు ఎక్కువ; ఆ ఖరీదు మేరకు ఎగుమతి చేయగల్గే దినుసులు తక్కువ. ఆహారంలో స్వయం సమృద్ధి అనలే ఎరగము. ఎన్ని దేశాలు ధాన్యసహాయం చేసినా చాలడంలేదు. దయనీయమైన నిస్సహాయ స్థితిలో ఉన్నాము.

మూడు పథకాలను నిర్వహించిన తర్వాత కూడా స్వయం సమృద్ధిని అందుకునే స్థితిని తీసుకురాలేక పోవడం పాలకవర్గపు అసమర్థతను చాటి చెపుతున్నది. ఉపన్యాసాలూ, సంజాయిషీలు ఎన్నైనా చెప్పవచ్చును. ఇంతవరకూ అవలంబించిన విధానాలు సక్రమమైనవి కావనేది స్పష్టం. కావలసినంత భూమి ఉంది, సమృద్ధిగా మనుష్యశక్తి ఉంది.

ఆరోగ్యం తప్ప తక్కిన సామర్థ్యాలు, విధానాలు, పరికరాలు లోపించడంవల్ల లక్ష్యాన్ని సాధించలేక పోతున్నాము. ప్రభుత్వాలు ఎంత హైరానపడినా, ఎన్ని కార్యక్రమాలు అమలుజరిపి చిందులు త్రొక్కుతున్నా తిండికొరత అనేది నానాటికీ ఎక్కువవుతున్నది.

సమస్యతో దాగుడుమూతలాడడం, చిట్కాలను ప్రయోగించడంతప్ప పరిష్కరించడమెలాగో పాలకవర్గానికి తెలియడం లేదు. పదేపేను సంవత్సరాల ప్లానింగు అమలు జరిపినా తెలుసుకోలేనివారు యికముందుతెలుసుకోగల్గుతారనే ఆశలేదు. ఎంత బాధనైనా ఓర్చుకునే శక్తి ప్రజలకుంది కనక పాలకవర్గానికి పెద్దగా ఆందోళనకూడా లేదు. రాష్ట్రప్రభుత్వాలు కలిసిరావడంలేదని కేంద్రమూ, బాధ్యత అంతా కేంద్రానిదే అని రాష్ట్రప్రభుత్వాలూ సంజాయిషీ చెపుతూ కాలక్షేపం చేస్తాయి. అంతగా అయితే "అధిక జనాభా" సంజాయిషీ ఉండనే ఉంది.

ధరలు ఎంత అన్యాయంగా, దుర్భరంగా పెరిగినా ప్రభుత్వం ఆందోళన చెందదు. ఈ దేశంలో ఆహారసమస్యకు రాజకీయాలను కలవరపెట్టే శక్తిలేదు. అంచేత పాలకవర్గానికి ఆ విషయంలో చింత ఉండదు. వాళ్లకు అతిముఖ్యమైనవి అధికారరాజకీయాలు; పదవులకోసం ఆరాటాలు; ముఖాతగాయిదాలూ; ఎన్నికలకోసం సన్నాహాలు.

ఐతే ఆహారసమస్యనుఅపలే విస్మరించడం కుదరదుకనక, అప్పుడప్పుడు చర్చలూ సమాలోచనలూ ఆర్భాటంగా జరుగుతాయి. బెంగుళూరులో త్రిసుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు యీ సమస్యపై పరిశీలన జరిపారు. రేపటి ఏ.ఐ.సి.సి. సమావేశంకూడా చర్చిస్తుందట. ఎన్ని చర్చలు జరిపినా, చప్పుడుతప్ప వెలుగు రాదు. ఆహార మండలాల ఏర్పాటును కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తాయి. కొన్ని సమర్థిస్తాయి. ధాన్యానికి కనీస ధర సమస్యను కూడా ఆలోచిస్తారట. పాత గాడులలోని వ్యవహారం నడిచి చివరకు సమస్య ఎక్కడున్నది అక్కడే ఉంటుంది.

ఆహారోత్పత్తి గురించి పెద్దలు ఎంత శాస్త్రీయంగా దూరదృష్టితో పథకాలు వేశారో తెలుసుకోవడానికి రసాయనిక ఎరువుల కరువు ఒక్కటేచాలు. మనరాష్ట్రంలో ఎరువుల కొరతవల్ల ఉత్పత్తి దెబ్బతినే ప్రమాదం ఉందని యీమధ్యనే ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి అన్నారు. దానికి సమాధానమా అన్నట్లు కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం మొన్న మద్రాసులో పత్రిసంగిస్తూ, ఎరువుల కొరతను తీర్చడం యిప్పట్లో సాధ్యంకాదన్నారు.

"నేల విడిచి సాము" అన్నట్లుగా వ్యవహారం సాగుతున్నది. ఆహారోత్పత్తి, సరఫరాలలో మనకు నిర్దిష్టమైన జాతీయవిధానం లేదని చిందని కృష్ణమీనన్ అన్న మాట అక్షరాలా సత్యం.

కజిపు దినపత్రిక సంపాదకుని అరెస్టు

కైరో, జూలై 22 (ఎ.పి) ఈజిప్టులోని ప్రముఖ దినపత్రిక "అల్ అహ్రామ్" స్థాపకుడు, ముఖ్యసంపాదకుడు అయిన ముహమ్మద్ హసనైన్ హేకల్ నిన్న పోలీసులు అరెస్టుచేశారని నమ్మకంగా తెలుస్తున్నది.

అరెస్టుకు కారణాలు తెలియలేదు. అధికారిక ప్రకటనలు ఎవరికీ తెలియలేదు.

రాజకీయ పర్యావలోకనం

నాల్గవ ప్రణాళికలో కార్మిక విధానం

ప్రజాస్వామ్య ప్రణాళికల లక్ష్యం, మానవ జీవితప్రమాణాన్ని స్థిరమైన పారిశ్రామిక వ్యవస్థలో మెరుగు పర్చాలనే సంగతి అంతా ఏకగ్రీవంగా ఆమోదిస్తారు. అయితే ఈ అభివృద్ధి అందరికీ సాధ్యపడుతుందిగాని, ఒక్కసారిగా మాత్రంకాదు. పారిశ్రామిక ఉత్పత్తి పెరగాలంటే యజమానులకు, కార్మికులకు మధ్య సహకారత, ఐక్యమత్యత, పరస్పర సహకారం ఉండాలి. అప్పుడే సమాజానికి లాభదాయకంగా వుంటుంది.

మొదటి ప్రణాళిక కాలంలో ప్రారంభించిన కార్మిక విధానం మరింత దృఢం చేయబడి, రెండవ ప్రణాళికలో పెంపొందించబడింది. కార్మిక విధానాన్ని రూపొందించటంలోనూ, దాని ప్రధాన లక్ష్యాలను సాధించటంలోనూ మన రెండవ ప్రణాళికకూడా తోడ్పడింది. మూడవ ప్రణాళికలో పారిశ్రామిక సామర్థ్యాన్ని, కార్మికులకు ఉన్నతజీవన ప్రమాణాన్ని పాదించుటకు ప్రయత్నం కొనసాగినప్పటికిని పారిశ్రామిక రంగంలో శాంతియుత పరిస్థితులు సామరస్యంగాలేవు. గతంలోపొందిన అనుభవాన్నిబట్టి, కొంతమంది పారిశ్రామిక యజమానులు, ప్రభుత్వానికి ఒక మెమొరాండం సమర్పించారు. కార్మికప్రణాళికలో కార్మికవిధానం రూపొందించేటప్పుడు ఉత్పత్తి పెంపుదలకు పారిశ్రామిక క్రమశిక్షణకు అధికప్రాముఖ్యం యిస్తూ, అధికోత్పత్తి లక్ష్యాన్నిఎప్పుడు కళ్ళముందు పెట్టుకోవాలని సూచించారు.

వేతనాలు-ఉత్పత్తి

కార్మికులకు వేతనాలు నిర్ణయించటం, ఉత్పత్తిపట్టి 1948లోనే వేతనాల కమిటి ప్రభుత్వానికి సిఫారుచేసింది. ఈ విషయాన్ని రెండు మూడవ ప్రణాళికలలోకూడ నిశితదృష్టితో పరిశీలించారు.

అయితే ఈ విషయాన్ని ప్రభుత్వం శ్రద్ధగా గమనించినట్టు తోచదు. ఉత్పత్తిని బట్టి వేతనాలు నిర్ణయించాలనే విషయాన్ని, వేతన నిర్ణయ అధికారులుగాని, ప్రభుత్వంగాని అనేక చూసిపోవటం శోచనీయం. వేతనాలు నిర్ణయించటంలో, పారిశ్రామిక ట్రిబ్యూనల్సుగాని, వేతన నిర్ణయబోర్డుగాని వివిధ పథకాలక్రింద కార్మికులు పొందుతున్న సంపాదన గమనించకుండా పొందుతవలసిన వేతనాలు పెరుగుతున్నవేగాని, పనిమాత్రం పెరగటంలేదు తత్ఫలితంగా ఉత్పత్తి కుంటుపడుతున్నది. ధరలు పెరుగుతున్నాయి. ఉత్పత్తి ఖర్చులు పెరుగుతున్నాయి. కర్మిక విధానం అయోమయంలో పడుతున్నది. వేతన వ్యాజ్యాలు వేతనాలకు ఉత్పత్తికి కలవవలసిన విధానం ఉత్పత్తిని లెక్కించే విధానాలు ఉత్పత్తి లాభాలను పంచుకోవలసిన సమాధానాలు కార్యయుతంగాపరిశీలించి లేకపోతే సూత్రాలకు ఈ విధానాన్ని సమీక్షించి, అనుక్రమాలాలచిను రూపొందించాలి

సెలవు దినాలు

మన దేశంలో ఆర్థిక పనిదినాలు తక్కువ గనక శిక్షణ పొందిన కార్మికుల కొరత ఉన్నది. గనక వెంటనే ఉత్పత్తిని పెంచటం సాధ్యంకాదు. అందువలన ఉన్న వనరులనే వినియోగించుకొని, ఎక్కువ కాలం కష్టపడి పనిచేసి ఉత్పత్తిని పెంచుకోవాలి. అంతకన్నా మార్గంలేదు ప్రస్తుతం అమలులో ఉన్న కార్మిక శాసనాల ప్రకారం కార్మికులు సంవత్సరంలో 240 రోజుల కన్నా పని చేయవలసిన అవసరం లేదు. తత్ఫలితంగా పారిశ్రామిక వ్యవసాయోత్పత్తి పెరుగుటకు అవకాశాలు చాలా తక్కువ పరిధిలోనే వుంటాయి ఈ పరిస్థితుల దృష్ట్యా కార్మికులు పనిచేసే రోజులు ఎక్కువ చేయవలసిన అగత్యం ఎంతగానో ఉన్నదని పారిశ్రామిక యజమానుల సంఘం ప్రభుత్వానికి సమర్పించిన మెమొరాండంలో తెల్పిరి

ఉద్యోగులు రాష్ట్ర ఇన్సూరెన్సు పథకాన్ని ఊతగా తీసికొని కొంత మంది కార్మికులు పని తీయకుండా గైరుహాజరు కావటం సాధారణంగా జరుగుతున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి, అవసరమైన సందర్భాలలో మాత్రమే కార్మికులకు మెడికల్ సర్టిఫికెట్‌తో సెలవు మంజూరు చేసేట్లుగా పథకా మార్పులవలనిదిగా యజమానులసంఘం కోరింది. వేతనాలతో కూడిన సెలవు దినాలనే గాకుండా సాధారణ రోజులు వేతనంలేకుండా కార్మికులు ఉపయోగించుకుంటారు. పనిచేయని దినాలలో మిగిలిపోయిన పనిని మిగతా దినాలలో అదనంగా పనిచేయుటకు అంగీకరించడం. ఈ రకమైన కార్మిక దృక్పథం అభివృద్ధిపరుచుటకు దర్పణంగా కూడా పనిచేయుటకు అంగీకరించడం. ఈ విషయానికి తగిన పరిష్కారమార్గం ప్రభుత్వం మాచించాలి. సెలవులు పెంచే విధానాన్ని తగ్గించాలి ఇతర దేశాలతో పోల్చిచూస్తే మనదేశంలో సెలవు దినాలు ఎక్కువ ఇతర దేశాలలో సెలవు దినాలు తొమ్మిది కన్నామించవు మనదేశంలో 28 సెలవు దినాలవరకూ వుంటాయి. సెలవుదినాలను విధిగా తగ్గించాలంటూ సెంట్రల్ కమిషన్ వారు, సుప్రీం కోర్టు జడ్జీ చెప్పి ఉన్నారు.

వేతనాల బోర్డులు

అనేక పరిశ్రమలలో వేతనాలను నిర్ణయించే బాధ్యత ఈ వేతనాల బోర్డులు నిర్ణయిస్తవి. ఈ విధానాన్ని పరిసంవత్సరాల కాలమైన సాగిస్తాయి. అయితే ప్రతి ఐదు సంవత్సరాలకు ఈ విధానాన్ని సమీక్షించి, ఇతర దేశాల విధానాన్ని పాటించాలంటూ యజమానుల సంఘం కోరింది. దానితోపాటు ప్రస్తుతం అమలులో ఉన్న బోనసు ఆర్డినెన్సు ప్రకారం కార్మికులు కనీస బోనసును కోరటకు అధికారం ఉన్నది. ఇది లాభాన్ని బట్టిగాని ఉత్పత్తిని బట్టిగాని ఉండాలిగాని విధిగా కనీస బోనసు యివ్వాలనటం వ్యాయసమ్మతంకాదని, ఈ క్లాజును తొలగించాలని యజమానుల సంఘం కోరింది.

కార్మిక సంఘాలు

ఈ సంఘాలలో ఐక్యతలేదు ఏదైనా ఒక సంఘం, యజమానులతో ఒప్పందానికి వచ్చిందంటే, మరొకసంఘం అందు కామోదించదు. అనేక రకాలైన సంఘాలు ఏర్పడివుండటంవల్ల వివాదాల పరిష్కారంలో ఆలస్యం జరుగుతున్నది ఇందుకు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా బాధ్యత వహించతప్పదు. పారిశ్రామిక వివాదాలచట్టం ప్రకారం కొన్ని సంఘాలను మాత్రమే గుర్తించటం జరుగుతున్నది. రాజకీయమైనఒత్తిడికి లొంగిపోతున్నారు రాజకీయ జోక్యం కూడ చేస్తే యూనియన్లలో జోక్యం చేసికొనటం ప్రభుత్వానికి తగదు. సమిష్టి బాధ్యతకు అంతరాయంగా వుంటుంది. ప్రస్తుతపు చట్టం ప్రకారం మైనారిటీ సంఘాలు వివాదవిషయాన్ని రెచ్చగొట్టి పనుకు జడి సంపాదించుటకు అవకాశముంది ఇది మార్చి, మెజారిటీ సంఘాన్నే గుర్తించవలసినదిగా యజమానులసంఘం కోరింది. మనదేశంలో ట్రేడ్ యూనియనిజం బలపడాలంటే బయటవారి ప్రమేయం లేకుండా, కార్మికులే కార్మికుల మీద నిలబడేటట్లుగా వుండాలి కార్మిక సంఘాలను ఎట్టి రాజకీయపు ఒత్తిడికి లోనుగాకుండా, కార్మికులే నిర్వహించుకొనుటకు బాధ్యత వహించాలి ట్రిబ్యునల్సుకు, కోర్టులకువెళ్ళేధోరణిని కనీసస్థాయికి తగ్గించే విధంగా మైత్రి చేయాలి. కార్మికుల మధ్యయజమానుల మధ్యకలిగే విభేదాలను పరిష్కరించుకొనేందుకు స్వచ్ఛంద మధ్యవర్తిత్వపు మార్గాన్ని ఇంకెక్కువగా అమలుజరపటానికి త్రిపక్ష విధానాలు కనుగొనాలి. కార్మికులకు శక్తిమంతమైన స్వతంత్ర సంస్థలు ఉండాలి.

కేంద్ర కార్మికమంత్రి శ్రీ వంజీవయ్యగారు "ఫలితాన్నిబట్టి వేతనం" అనేపథకాన్నిరూపొందిస్తున్నామనిచెప్పారు ఇది చాలామంచిది. దీనివలన కార్మికుల సంపాదన శక్తి పెరుగుటకు వీలుంటుంది పారిశ్రామిక యజమానుల సంఘం ప్రభుత్వానికి సమర్పించిన మెమొరాండంలోని పై విషయాలను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించి యజమానులకు, కార్మికులకు సమ్మతిలేకుండా, కార్మిక విషయాలకు సంబంధించిన పథకాలేవీ వసతులను విస్తరించటానికి పరిశీలన ప్రాతిపదికన విస్తృతంచేయటానికి పథకాలు పరిశీలించాలి.

పశ్చిమ జర్మనీ అణ్వాస్త్రధారణ: ప్రపంచశాంతి

ఉత్తర అట్లాంటిక్ కూటమి సైనిక వ్యవస్థలో మార్పులు జరగాలని చాలాకాలం క్రితమే అవాటి వాటో నర్వాపెరాపితి జనరల్ కార్స్టడ్ సూచించాడు ఆ సూచనలు అనేక తర్కవితర్కాలు జరుగుతూవచ్చాయి. అవి యీ వాడు చివరిదశకు వచ్చాయి. ఇతర దేశాలకుకూడా అణ్వాయుధాలు లభించి, "మిమిషి అణ్వస్త్రబలం" అనే పథకంలో అమెరికాతోపాటు జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ ప్రధాన భాగస్వామి కాబోయే ప్రమాదం ఏర్పడింది.

పశ్చిమ జర్మనీ ఎంత మూల్యమైనా సరేచెల్లించి అణ్వాయుధాలు పొందడానికి సిద్ధంగావుంది. పశ్చిమ జర్మన్ ప్రభుత్వం ప్రపంచంలో ఉద్రిక్తతను, యుద్ధప్రమాదాన్ని తీవ్రంచేసేవిధానాన్ని స్వీకరించి అనుసరిస్తూంది దీనిని పాశ్చాత్య రాజ్యాల పాలకవర్గాలు చేయూతనిచ్చి పశ్చిమ జర్మనీకి అణ్వాయుధాలు లభించేయటకు తోడ్పడుతున్నారు.

"సోవియట్ దేశం దాడిచేసే ప్రమాదమున్నదని" ప్రజలను భయపెట్టి ఒకప్పుడు ఆయుధాలు, సైనిక కూటాలు, సైనికస్థావరాల నిర్మాణం-వీటి బాగా ఎక్కువచేయడం జరిగింది. ఈ "ఉన్మాదం"లో పశ్చిమ జర్మనీకి బాగా ప్రోత్సాహం లభించింది అడిసోవర్ ప్రభుత్వంలో సైనికబలాలు బాగా వృద్ధిచేయబడ్డాయి. తాలిసాలు రాకెట్ బేసులు నిర్మించబడ్డాయి. కీలకమైన ప్రపంచయుద్ధంలో బాంబుల వరాజయానికి పరిహారం చేయాలనే ఉద్దేశాన్ని పశ్చిమజర్మనీ సైనిక ప్రభుత్వాధిపతులు బహిరంగంగానే చెప్పడమ్మన్నారు పార్ట్స్‌డమ్ ఒడంబడిక నిషేధించిన ఏర్పడిన పరిహార్దులను చెరిపివేయాలని వారు పోగొటుకున్న ప్రాంతాలను (అంటే తూరుప్రర్మన్, యిరుగు పొరుగురాజ్యాలు. సోవియట్ దేశంలోని కొన్ని ప్రాంతాలు) దురాక్రమణ చాలా మళ్ళీ కబళించాలనే ఉద్దేశంతో పశ్చిమజర్మన్ ప్రభుత్వం తన విదేశాంగ విధానాన్ని రూపొందించుకుంది

తన ఉద్దేశాలు నెరవేరేందుకు పశ్చిమ జర్మనీకి అణ్వాయుధాలు అవసరమయాయి.

"మిమిషి అణ్వస్త్రబలం" అనే పథకంలో పశ్చిమజర్మనీకూడా ఒక భాగస్వామి అనీ, పథకంలోని భాగస్వాములందరూ అంగీకరిస్తేనే పశ్చిమజర్మనీ యీ అణ్వాయుధాలను ఉపయోగించగలుగుతుందనీ చెబుతున్నారు. కాని పశ్చిమజర్మన్ సైనికాధిపతులు తక్కిన పారి ప్రమేయంలేకుండా తమంతట తాము అణ్వస్త్రాలు ప్రయోగించినట్లయితే మిగిలిన భాగస్వాములంతా ఆ చర్యను బలపరచడంతప్ప వేరే చేయగలిగినదేమిటి?

ఎందుకంటే, ఉదాహరణకు, పశ్చిమ యూరోపియన్ యూనియన్ గురించి ఉత్తర అట్లాంటిక్ కూటమిలో పశ్చిమ జర్మనీని చేర్చుకోవడంగురించిన ఒడంబడికను తీసుకుందాం. పశ్చిమ జర్మనీ పునరాయుధ ధారణను అదుపులో పెట్టడం జరుగుతుందని ఆవాదు కూడా హామీలు యిచ్చారు ఈవాదు పశ్చిమ జర్మనీ ఎవరికిఅదుపులో నూలేదు, సరిగదా బుద్ధిపూర్వకంగా దాని ఆయుధీకరణకు ప్రోత్సాహమూ చేయూత యిచ్చిన వారికి ఇదేశాలిస్థితిలోవుంది

ప్రపంచంలో ఉద్రిక్తత తగ్గిందని వెంటనే యుద్ధం వచ్చే ప్రమాదం లేదని పాశ్చాత్య రాజకీయ వేత్తలు చాలాసార్లు ప్రకటించారు కొందరు "సమిష్టి అణ్వస్త్ర బలం" పథకాన్ని వ్యతిరేకించారు కూడాను. ఈవాదు సామ్యవాద దేశాలు ఇతర దేశాలపై దాడి చేస్తాయంటే ఎవరూ నమ్మడు కాబట్టి సమిష్టి అణ్వస్త్రబలం అనేది అత్యంత రక్షణకోసం ఎంతమాత్రం కాదు. అది అంతర్జాతీయ ఉద్రిక్తతను ఎక్కువచేయడానికి, దురాక్రమణకూ పూనుకోవడానికి, దురాక్రమణకూ పూనుకోవడానికి సాధనం.

అంతేకాకుండా, నిరాయుధీకరణ గురించి కొంత కాలమై చర్చలు జరగుతున్నాయి నిజమే. ఈ చర్చలు చప్పుకొందనికి ప్రయత్నం సాధించలేదు. కాని ఒకవైపు నిరాయుధీకరణను గురించి చర్చిస్తూ యింకోవైపు నిరాయుధీకరణపై ప్రతిబంధకమైన చర్యలు తీసుకోవడం సబబేనా? సమిష్టి అణ్వస్త్రబలం పథకం యీ చర్యలకు తీవ్రమైన అవరోధంకాగలదు

కాబట్టి సమిష్టి అణ్వస్త్రబలం పథకం అంతర్జాతీయ ఉద్రిక్తతను తీవ్రంచేసే సాధనమే తప్ప మరేమీ కాదు. అయితే పశ్చిమ జర్మన్ సామ్రాజ్యవాదుల సైనికశక్తి పెరుగుతూ దాని వల్ల ప్రమాదం తీవ్రమవుతూంటేసామ్యవాద దేశాలు నిర్లక్ష్యంగా కళ్ళుమూసుకుని కూర్చుంటాయా? అవును. ఈ అణ్వస్త్ర సహాయపథకం కలిగించే అంతర్జాతీయ ఉద్రిక్తత, ప్రచ్ఛన్న యుద్ధం ఎక్కువకావాలనే వాంఛిస్తున్నవారు. అన్నిటికీ సాధనంగా ఉపయోగించి, తక్కిన దేశాలను బెదిరించవచ్చును.

శాంతిని, శాంతియుత సహజీవనాన్ని వాంఛించేవారంతా యీ సమిష్టి వాటో అణ్వస్త్ర బలాల పథకాలను చూసి ఆందోళన చెందుతున్నారు అయుధీకరణ పరిగ్గా కాదే నిరాయుధీకరణపై ఒడంబడిక అసాధ్యమవుతుంది. పశ్చిమ జర్మనీ అయుధశక్తి పెరిగిన కొద్దీ మధ్యయూరోపులో యుద్ధప్రమాదాన్ని తగ్గించడమూ. అణ్వాయుధాలు విస్తరించే కొద్దీ అణ్వస్త్ర రహిత మండలాలను నిర్మించడమూ అసాధ్యమవుతుంది సమిష్టి అణ్వస్త్ర బలం సామ్యవాదాలను ప్రపంచ న్యూనతాభావం ఒక భాగంగా అరిచిత్యాలకి తీవ్రప్రమాదం సమిష్టి అణ్వస్త్ర బలాల ఏర్పాటాన్ని చెకోస్లొవాకియా వ్యతిరేకిస్తున్నదంటే భయంవల్ల కాదు ఈ పథకం యుద్ధ ప్రమాదాన్ని తీవ్రం చేసుంది కాబట్టి దాన్ని తీవ్రం చేస్తుంది కాబట్టి దాన్ని వ్యతిరేకిస్తూంది

అయితే ఈ సమిష్టి అణ్వస్త్ర బలాలు ఏర్పడిన వెంటనే యుద్ధం ప్రారంభం కాదు. కాని పశ్చిమ జర్మనీకి మరింత బలాన్ని చేకూర్చడంవల్ల ప్రపంచానికి యుద్ధం సంభవించగల ప్రమాదం ఎక్కువవుతుంది పశ్చిమ జర్మనీ చేతులలో అణ్వస్త్రాలుంచినవారికే యీ పథకం ఎదురుతిరిగి వారు తీవ్రమైన ఆపదకు గురికావలసి వస్తుంది.

యన్. యన్. రావు

జరోమిర్ స్వాంబెర్క్

రాష్ట్రీయ వికాసదళం కొనసాగించాలని కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 22 (పి.టి.ఐ) రాష్ట్రీయవికాసదళం పథకాన్ని కొనసాగించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకాన్ని అమలుజరిపి కీలకాలలో పరిమిత దృఢకాయులైన వారందరిని సహకారులుగా చేర్చుకొని అభివృద్ధి ప్రాజెక్టులలో పనిచేయడానికి లేక స్వీయపునరావాసాభివృద్ధిగా కార్యక్రమాలలో పనిచేయడానికి వారికి శిక్షణను ఇస్తారు. కరదాతృలు ఈ పథకం పట్ల చూపుతున్న ఆసక్తి దృష్ట్యా దీనిని కొనసాగిస్తున్నారు.

సహకారులసంఖ్యను రెట్టింపు అవగా ఆరువేల మందికి పెంచితలాలి కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రారంభంలో దీనిని 6 నెలల కాలంమాత్రమే అమలు జరపాలని నిర్ణయించారు.

ఈ ప్రాజెక్టులలో సహకారులుగా ఉన్నవారుచేస్తున్నకృషికి సంతృప్తి కరంగా వుందని వివరిస్తూ, నిన్నటిరోజున పువరా వాపకల్పనా కేంద్రమంత్రిత్వశాఖ ఒక ప్రకటనను జారీచేసింది.

నవ్య సాహితీ సమితి కార్యవర్గం

హైదరాబాద్, జూలై 22

ఈ మధ్య జరిగిన నవ్యసాహితీ సమితి సర్వసభ్య సమావేశంలో వచ్చే సంవత్సరానికి ఈ క్రింది పేర్కొన్న కార్యవర్గం ఎన్నికైనది

అధ్యక్షులు ముళ్లపూడి తిమ్మరాజు అర్థశుడు పి.వి రామారావు ఉపాధ్యక్షులు, కవ్వగంటుల సత్యనారాయణ (మద్రాసు) ఉపాధ్యక్షులు పోతుకూచి సాంబశివరావు (విశాఖపట్నం) కార్యదర్శి ఎవి జవాహరరావు - కార్యదర్శి దాదా గోపాకృష్ణ - కోశాధికారి. శ్రీమతి రాధారాణి బ్రహ్మాణ్యం ఎడిటర్ బుల్లెటిన్. ఎడిటర్ రామకృష్ణరావు - సాహిత్యసంఘం అధ్యక్షులు, చంద్రమౌళి - గ్రంథాలయ ఉపసంఘం అధ్యక్షులు. కుమార వాసిరెడ్డి సీతాదేవి - ఆర్థిక ఉపసంఘాధ్యక్షులు ప్రతినిధులను ఇతర ఉపసంఘాలలో సభ్యులను కార్యవర్గం త్వరలో నియమిస్తుంది.

ప్రజావాణి

ప్రయాణీకులకు బస్సు కండక్టర్ల తోడ్పాటు ముఖ్యం

అయ్యా!

హైదరాబాద్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నగరాలలో బస్సుల దొరకక ప్రయాణీకులు ఎన్నో ఇబ్బందుల పాలవుతున్నారు. ప్రతిరూట్ ప్రతిస్టేజీలో రెండేసి గంటలు నిలబడ్డా కూడా ఒక్కొక్కప్పుడు బస్సులు దొరికే అవకాశాలు కనుపించవు. తుదకు విసుగెత్తి నడిచో లేక రిక్షాలోనో వెళ్ళవలసివస్తుంది. ప్రతిస్టేజీవద్ద అవసరమున్నప్పుడు బస్సులు పేజీకి ముందుగానో లేక అవసరం నిలబెట్టి ప్రయాణీకులను దించుటలో లేక ఎక్కించడమో జరుగుతున్నది. దీనివల్ల గంటలకొద్దీ నిలబడే ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగుతున్నాయి కలకత్తా బొంబాయి మద్రాసు వంటి పెద్దపెద్ద నగరాలలో రెండు మూడు నిమిషాలకు ప్రయాణీకులకు ఒక బస్సుదొరుకుతుంది. కానిమన రాష్ట్ర రాజధానిలో ప్రయాణీకులకు బస్సులకరువు ఇకకండక్టర్లు ప్రయాణీకులబస్సులో ఎక్కకముందు లేక దిగకముందే బెల్ కొట్టడము జరుగుతున్నది. దీనివల్ల స్త్రీలు లేక వృద్ధులు క్రింద పడిపోవడము చూస్తున్నాము దీనికారణం కండక్టర్లు క్రమశిక్షణలో ప్రవర్తించకపోవడము కారణం. కండక్టర్లు ప్రతి స్టేజీవద్ద బస్సులు నిలబెట్టి వయోజీలుపట్ల మర్యాదగా ప్రవర్తించి వారిని ఎక్కించి దిగుతూ ప్రవర్తించడము వారి కర్తవ్యము. బస్సులో పొగవగైరా త్రాగకూడదని బోర్డులు పెట్టికూడ ప్రయోజనము లేదు. దీనికి కండక్టర్ల అశ్రద్ధ కండక్టర్లు సిగరేట్లు వగైరా త్రాగే వారిని త్రాగకూడదని చెప్పి ఒప్పించడము వారి కర్తవ్యము

కాబట్టి బస్సు ప్రయాణీకుల ఇబ్బందులు తొలగించుటకుసత్వరచర్యలు గైకొంటారని రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారిని వేడుకుంటున్నాము.

వై. బి. సాయిరెడ్డి
ఎ. రామారావు
లక్ష్మీనగర్, నిజాంబాద్.

* * *

ఆసిఫ్ నగర్‌లో కిరసనాయిల్ కొరత

అయ్యా!

ఆసిఫ్‌నగర్‌లో గత నెల రోజులుగా కిరసనాయిల్ కొరత ఏర్పడి ప్రజలు అనేక విధాలుగా బాధపడుచున్నారు.

ఇక్కడ దుకాణాల్లో కిరసనాయిల్ అసలు అమ్ముటలేదు. ఒకవేళ అమ్మినా సీసా 1 కి 1 60 పైసల చొప్పున అమ్ముతున్నారు.

సామాన్య ప్రజలు ఇంత ఖరీదు వెచ్చించి కొనుక్కోవటం చాలాకష్టమే అవుతున్నది.

పేద ప్రజలకు ఎలాగో విద్యుత్ దీపాలు లేవు కదా! ఇక కిరసనాయిల్ ఉపయోగించుట కనక ప్రభుత్వం వెంటనే కిరసనాయిల్ సరఫరాను మెరుగుపరచిన చాలా ధన్యులమౌతాము

ఆసిఫ్‌నగర్: దామోదర్ రావు

* * *

సిరిసిల్లలో కిరసనాయిల్ కొరత

అయ్యా!

సిరిసిల్లలో కిరసనాయిలు కొరత ఏర్పడి ప్రజలు నానాబాధలకు లోనగుచున్నారు.

సమస్యంతా ఇక్కడ చేనేత కార్మికులు వేల సంఖ్యలో ఉన్నారు. వారంతా చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున ప్రభుత్వం వెంటనే తగుచర్య గైకొంటారని కోరుతున్నాము.

సిరిసిల్ల: రాజలింగం
యువజన కాంగ్రెసు కార్యదర్శి

* * *

కొత్తజిల్లాకు భవనాల నిర్మాణం ఆపాలి

అయ్యా!

మాతన జిల్లాకులవ్యవస్థ ఏర్పడిన తరువాత నకిరేకల్ పేట జిల్లాకు పటన్ చెరువు జిల్లాకుయిందుకు లిపివేసి అటుతరువాత 90 వేల రూపాయలతో నిర్మించబడిన స్థానికజిల్లాకు భవనములయందు తిరిగి పాలనా కార్యాలయములు వెలకొల్పబడక పోవుటవలన భవనములు నిరిజీవస్థితిని గురియగుచున్నవి. ఒక వైపు నిర్మించబడిన భవనములు శిథిలమౌతుండగా. మరియొకవైపు నూతనముగా నల్గొండ చౌరస్తాయందు జిల్లా భవనము నిర్మాణముగురించి, కొందరు ప్రజాహాయకులు తీవ్ర కృషి సలుపుచున్నారని వినికిడి. ఒకవైపు ప్రభుత్

రాష్ట్రంలో ప్రతి 15 కిలోమీటర్లకు ఒక పోస్టు ఆఫీస్

పోస్టుమాస్టర్ జనరల్ స్వామినాథన్ వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 22

ఆంధ్రప్రదేశ్‌లో 2500 మంది జనాభాగల ప్రతిచోట ఒక పోస్టు ఆఫీసు వుంది. అంటే ప్రతి 15 కిలోమీటర్ల దూరంలోను ఒక పోస్టు ఆఫీసు వుందని, ఆంధ్రప్రదేశ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ స్వామినాథన్ నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు. "మాతవరకా పోస్టు ఆఫీసులను ప్రారంభించే విషయంలో, మన రాష్ట్రంలో మూడవ ప్రణాళికా లక్ష్యాలను అధిగమించినట్టు శ్రీ స్వామినాథన్ ప్రకటించారు, రాష్ట్రం మొత్తం మీద 13 వేల పోస్టు ఆఫీసులు ఉన్నాయి.

పోస్టుఆఫీసులను కొత్తగా ప్రారంభించే విషయంలో గ్రామ పంచాయితీలకు ఎక్కువ ప్రాధ్యత వహించినట్టు ఆయన చెప్పారు. ప్రస్తుత ప్రణాళికాకాలంలో 800 కొత్త బ్రాంచి సబ్ పోస్టు ఆఫీసులు నెలకొల్పినట్టు ఆయన పేర్కొన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలలోని పోస్టు సౌకర్యాలకు ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ ప్రాంతాలలో విస్తరించిన తపాలా సౌకర్యాలతో పోలి చూస్తేఅవి తక్కువేనని ఆయన అన్నారు

తపాలా శాఖకు చెందిన సేవింగ్సు బ్యాంకు సౌకర్యాలు కూడా గ్రామ ప్రాంతాలకు విస్తరించబడినాయి 4 వేల బ్రాంచి పోస్టు ఆఫీసులలో నేడు సేవింగ్సు బ్యాంకు కార్యాలు ఉన్నాయి. ప్రణాళికారంభంలో 600 పోస్టు ఆఫీసులలో మాత్రమే సేవింగ్సు బ్యాంకు సౌకర్యాలు ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ సర్కిల్‌లో 1964-65 సంవత్సరంలో టెలిఫోన్, టెలిగ్రాఫ్ తీగెలు దొంగిలించిన కేసులు 418 వచ్చినాయని పోస్టు మాస్టర్ జనరల్ చెప్పారు దీనివల్ల బాదావు 7000 గంటలవరకు టెలిఫోన్, టెలిగ్రాఫ్ సర్క్యూట్లలో అంతరాయం కల్గిందని పోలీసుల సహాయంతో ఇటువంటి దొంగతనాలను అరికట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా ఆయన చెప్పారు.

టెలిఫోన్ ఎక్స్ఛేంజీ

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 800 టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు ఉన్నాయని ఈ సంవత్సరం అదనంగా 6 టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు నెలకొల్పదలచారని పోస్టు మాస్టర్ జనరల్ చెప్పారు.

విశాఖపట్టణానికి అదనంగా 900 లైన్లు విస్తరించ వేయడంతో 1100 లైన్ల ఆటోమేటిక్ ఎక్స్ఛేంజీ మంజూరు చేయబడింది. విజయవాడలో ఆటోమాటిక్ ఎక్స్ఛేంజీ ఏర్పాటుచేయడానికి పనులు జరుగుతున్నాయి. అటు తరువాత ప్రధానమైనదిగుంటూరు ఎక్స్ఛేంజీ ఇక్కడ ఆటోమాటిక్ ఎక్స్ఛేంజీ నెలకొల్పడానికి మరొక భవనం ప్రారంభమైంది

టెలిగ్రాఫిస్టులకు దేవభాగరలిపిలో శిక్షణను ఇచ్చే కార్యక్రమం మొదలైంది

ప్రస్తుతం దేవనాగరలిపిలో టెలిగ్రాములుతీసుకునే సౌకర్యం 29తపాలా కార్యాలయాలలో మాత్రమేవుంది.

టెలిఫోన్ ఎక్స్ఛేంజీలన్నిటి పరిధిలోకి ఫోటోగ్రామ్ సౌకర్యాలను విస్తరించి చేయడానికి కృషి జరుగుతూంది.

విజయవాడ టెలెక్స్ ఎక్స్ఛేంజీ నెలకొల్పడానికి ప్రభుత్వ అనుమతి లభించింది గుంటూరు, విశాఖపట్టణాలలో కూడా ఈ సౌకర్యం విస్తరించబడేసే విషయంలో పరిశీలన జరుగుతూంది.

ఆదిలాబాద్‌లో 17 లక్షలతో తపాలా కార్యాలయ భవన నిర్మాణం

వచ్చే మార్చి మాసాంతానికి సిద్ధమయ్యే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 22

ఆదిలాబాద్‌లో తపాలాశాఖకు మాతవరకా నిర్మిస్తున్న భవనం వచ్చే మార్చి మాసాంతానికి సిద్ధమౌతుందని ఆంధ్రప్రదేశ్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎ. స్వామినాథన్ నేడు ఇక్కడ చెప్పారు ప్రస్తుతంగల్లో ఈ భవనానికి మూడు అంతస్తులు ఉంటాయని. పిటలో జి. పి. ఓ. సెంట్రల్ టెలిగ్రాఫ్ ఆఫీస్, ఆర్. ఎం. ఎస్. ఆఫీసు, పరిపాలనా శాఖకు సంబంధించిన కొన్ని కార్యాలయాలు నెలకొల్పబడుతాయి అటు తరువాత ఈ భవనంపైన మరిరెండు అంతస్తులు నిర్మిస్తారు.

ఈ భవనం 17.6 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబడుతూంది.

ఈ భవనంపైన ఒక క్లాక్ ను ఏర్పాటు చేయాలని పత్రికా ప్రతినిధులు చేసిన సూచనకు పోస్టుమాస్టర్ జనరల్ అంగీకరించారు.

రైల్వే మండలం ప్రారంభించే తేదీపై పాటిల్‌తో చర్చించాలి

ముఖ్యమంత్రికి తెన్నేటి విశ్వనాథం సూచన

హైదరాబాద్, జూలై 22
(ఎ. ఎన్. ఎస్)

హైదరాబాద్‌లో కేంద్ర కార్యాలయంతో ఎప్పుడు దక్షిణ సెంట్రల్ రైల్వే నూతనమండలాన్ని ప్రారంభించేది రైల్వేమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌తో ప్రస్తావించాలని శాసన సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి సూచించారు.

ఆంధ్రప్రదేశ్ రైల్వే కర్మచారిసంఘం ప్రతినిధులు తనవద్దకు వచ్చి వివేదించిన విషయాలను శ్రీ విశ్వనాథం ముఖ్యమంత్రికి వివరించారు. నూతన రైల్వే మండలం ఏర్పరచడానికి పూర్వం అన్నిగేడులోనూ ప్రస్తుతంఉన్న ఖాళీలనుభర్తీ చేయాలని, సిబ్బందిని భాయంచేయాలని ద్వారా భవిష్యత్తులో చిక్కులను తొలగించాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం ముఖ్యమంత్రికి సూచించారు

శ్రీ విశ్వనాథం, ఇంకా పరిగణన పెండ్గువిన అంశాలను కూడా ముఖ్యమంత్రికి సూచించారు. రైల్వేసిబ్బందికి వసతి గృహాలు సౌకర్యాల విస్తరణ విద్యా వైద్య సౌకర్యాల అభివృద్ధి 1930వ సంవత్సరంలో జరిగిన జనరల్ సమ్మె కారణంగా ఉద్యోగాల నుండి తొలగించబడినవారి పునర్నియామకం వాటిలో ప్రధానమైనవి.

ప్రభుత్వ ఫిల్మ్ విభాగం ద్వారా వాణిజ్య సంస్థల చిత్రాల విడుదల

న్యూఢిల్లీ, జూలై 22

వాణిజ్య సంస్థలు నిర్మించే చలనచిత్రాలు రేడియో సమాచార మంత్రిత్వశాఖకు చెందిన ఫిల్మ్స్ విభాగం ద్వారా విడుదలచేయడానికి ఇప్పుడు అవకాశం కల్పించారు ఇలా చిత్రాలు విడుదల అయినప్పుడు ఆయా చిత్రాలు నిర్మించిన సంస్థల పేర్లు టైటిల్ లు వాటితో పొందుపరచడం జరుగుతుంది. 35 మిల్లీమీటర్ల ఫిల్ముపై దేశంలో నిర్మించబడి, చలనచిత్ర పరిషత్ మండలి ఆమోదం పొందిన చలనచిత్రాలు మాత్రమే ఇందుకు అర్హమైనవి. వీటి పొడవు 900 మీటర్లకు మించకూడదు ఈ చిత్రాలలో ఆయా సంస్థలకు సంబంధించిగాని ఆ సంస్థలు తయారుచేసిన ఉత్పత్తులకు సంబంధించిగాని ఎటువంటి అడ్వర్టైజ్‌మెంటులు ఉండకూడదు.

హైదరాబాదు హిందీ ప్రచారసభ పరీక్షలు సెప్టెంబరుకు వాయిదా

హైదరాబాద్, జూలై 22

వచ్చే నెల 21వ తేదీనుండి 28వ తేదీవరకు జరుగనున్న హిందీ పరీక్షలను కొన్ని ఇబ్బందుల కారణంగా సెప్టెంబర్ 11, 12, 13 తేదీలకు వాయిదా వేసినట్టు హైదరాబాదు హిందీ ప్రచార సభ రిజిస్ట్రార్ డాక్టర్ పరిధర్ విద్యాలంకార్ ఒక ప్రకటన చేశారు హిందీ పరీక్షలు జరిగే తేదీల మార్పును గమనించవలసిందని అయన పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు, అర్హులైన అర్హులకు సూచించారు.



పంజాబ్ వ్యవసాయ, సుపోషణశాఖ మంత్రి రంజిత్ సింగ్ ఇటీవల మహాబాద్‌లోని ప్రాంతాలను సందర్శించినప్పటి దృశ్యం.

ఆగస్టు 25న వ్యవసాయ కార్మిక విషయాలపై ఢిల్లీలో గోష్ఠి ఏర్పాటు

న్యూఢిల్లీ, జూలై 22

వ్యవసాయ కార్మిక విషయాలపై అఖిలభారత గోష్ఠి వచ్చే నెల 25వ తేదీన న్యూఢిల్లీలో జరుగుతుంది. ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, దీన్ని ప్రారంభిస్తారు

కార్మిక, ఉపాధికల్పనా శాఖల కేంద్ర మంత్రి శ్రీ డి. సంజీవయ్య దీనికి అధ్యక్షత వహిస్తారు.

ప్రణాళిక సంఘం ఆహార, వ్యవసాయం, మార్కెటింగ్ శాఖ గృహనిర్మాణాల మంత్రిత్వశాఖ, సమాజ వికాసం, సహకారం మంత్రిత్వశాఖ సాంఘిక భద్రత శాఖ, విశ్వవిద్యాలయాలు, ఖాదీ, గ్రామ పరిశ్రమల మండలి దేవేతర సంస్థల బోర్డు మొదలైనవి ఈ గోష్ఠిలో పాల్గొనవచ్చు వ్యవసాయ కార్మికులకు సంబంధించిన అన్ని సమస్యల గురించి ఈ గోష్ఠిలో కూలంకషంగా చర్చిస్తారు.

ఢిల్లీలో ఆగస్టు 16న ట్రేడ్ యూనియన్ ప్రతినిధుల మహాసభ

హైదరాబాద్, జూలై 22.

రాష్ట్రీయ సంగ్రామ సమితి యాజమాన్యంకింద భారతదేశంలోని వివిధ ట్రేడ్ యూనియన్ సమావేశం ఈనెల ఆగస్టు నెల 16,17 తేదీలలో ఢిల్లీలో జరుగుతుందని, ఎ.పి.టి.యు.సి జనరల్ కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సంగ్రామసమితి కన్వీనర్ శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డి ప్రకటించారు.

దేశంలోని 20 లక్షలమంది కార్మికుల ప్రతినిధులు దాదాపు 2 వేలమంది ఈ సమావేశంలో పాల్గొంటారు. అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ హింద్ మజ్దూర్ పంచాయత్, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, బ్యాంకులు భీమాకంపెనీలు బొగ్గుగనులు, సిమెంటుఫ్యాక్టరీలు మొదలైన సంస్థకు చెందిన సమాఖ్యల, అనుబంధ సంఘాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరౌతారు,

ఈ సమావేశంలో వర్తమానదేశ పరిస్థితిని సమీక్షించి, దేశంలోని కార్మిక వర్గాన్ని సమీకరించేటందుకు కార్యాచరణ విధానాన్ని రూపొందిస్తారు. కార్మికుల కోరికలలో ఆహారధాన్యాలను, బ్యాంకులను జాతీయంచేయడం. ఆహారధాన్యాల విషయంలో ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు సరసమైన ధరలు నిర్ణయించడం. కౌశ డిపోలకు ఆహారధాన్యాల సక్రమ సరఫరా. కరువు భత్యాన్ని జీవనప్రమాణ సూచితో కలపటం ప్రభుత్వ పైవేటు రంగాలలో పనిచేసే కార్మికులందరికీ బోనసను వర్తించే విధంగా చట్టసవరణం. డిటెన్యూలను విడుదల చేయడం ప్రధానమైనవి.

"భారత్‌బంద్" జరిపే అవకాశాన్ని కూడా ఈ సమావేశంలో పరిశీలిస్తారు.

దేశవ్యాప్త ఆందోళనోద్యమం ప్రారంభించటానికి ఆగస్టు 17వ తేదీనాడు పార్లమెంటు యెదుట ప్రదర్శనలు జరుపుతారు. ఈ సమావేశానికి హాజరయ్యే ప్రతినిధులు, ఢిల్లీలోని కార్మికులు ఈ ప్రదర్శనలలో పాల్గొంటారు. ఈ సమావేశానికి హాజరుకావడానికి ఆంధ్రప్రదేశ్‌నుండి 100 మంది ప్రతినిధులు వెడతారు.

శ్రీ ఎస్. ఎ డాంగే, ఇందులాల్ యాజ్నిక్, శ్రీ కంతం వాయర్, శ్రీ జార్జి ఫెర్నాండెస్, శ్రీ ప్రభాత్ కార్ ప్రభృతులు కూడా పాల్గొంటారు.

గంగానదిపై వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ సంకల్పం

పాట్నా, జూలై 22 (యు. ఎస్. ఐ)

గంగానదిపై వంతెనను నిర్మించాలని కేంద్రం యోచిస్తున్నది.

వంతెనను నిర్మించడం వీహార్ లోని బోయార్ వద్దనా లేక ఉత్తర ప్రదేశ్‌లోని పాటిపూర్ వద్దనా అనే విషయం ఇంకా తేలలేదని వీహార్ రవాణా మంత్రి నిన్న అసెంబ్లీలో ప్రకటించారు.

ఉన్నతవిద్యకు ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయరాదు

రాష్ట్ర ఉపాధ్యాయసంఘకార్యదర్శి అభిప్రాయం

హైదరాబాదు జూలై 22

రాష్ట్ర ఉపాధ్యాయసంఘ కార్యదర్శి శ్రీ డి రాజన్న ఒక పత్రికా ప్రకటన చేస్తూ ఉన్నతవిద్యా విషయాలను పరిశీలించటానికి ప్రత్యేకంగా ఒక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయడం అసంబద్ధమైన చర్యఅని చెప్పారు.

ఈవిధంగా చర్య తీసుకోవటంలో, ప్రభుత్వానికి ఎటువంటి ఆలోచన లేకపోయిందని ఈ విషయాన్ని ఎప్పుడూ విద్యాపేత లతో సంప్రదించలేదని ఈ నిర్ణయం ఉపాధ్యాయులలో తీవ్రఅసంతృప్తికి కారణమైందని శ్రీ రాజన్న అన్నారు.

శ్రీ రాజన్న మాట్లాడుతూ ఇంకా ఈవిధంగా అన్నారు.

"ప్రస్తుతం దేశంలో విద్యాశాఖ పరిపాలనా విధానాన్ని పునఃపరిశీలనచేస్తున్న సందర్భంలో ఈవిధంగా విద్యాశాఖ డైరెక్టరేట్‌ను రెండుగా విభజించటాన్ని ఉపాధ్యాయ సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.

విద్యాలయాల తనిఖీ విషయంలో ప్రభుత్వం తీసుకున్నచర్య మంచిదే డి ఇ ఓ లకు అధికారం ఇవ్వటం సబబే. ఇందువల్ల అధికార వికేంద్రీకరణ జరిగి ఉపాధ్యాయులకు శ్రమ తప్పిస్తుంది"అని రాజన్న వ్యక్తం చేశారు.

హైస్కూలు అధ్యాపకులు ఎప్పుడైనా అవసరం వస్తే తాలేక్ లెక్చరర్ కావటానికి ఈ విభాగంవల్ల ఇబ్బందులు పేర్పడుతాయని, ఆ ఒక్క అడ్వాన్టేజికూడా అధ్యాపకులు పోగొట్టారని శ్రీ రాజన్న విచారం వ్యక్తం చేశారు.

'సహాయక సంస్థ చర్చల వాయిదాపై ఉచ్ ఆక్షేపణ తెలపలేదు'

కరాచీ వార్తలపై హేగ్ ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

దిహేగ్, జూలై 22 (ఎ.ఎఫ్.పి)

పాకిస్తాన్ సహాయక సంస్థ సమావేశాన్ని సెప్టెంబరుకు వాయిదా వేయడం పట్ల అమెరికాకు చెందిన లాండ్ ఎయిడ్ పథకం తెలిపినట్టు కరాచీనుండి వచ్చిన వార్త "పూర్తిగా అవాస్తవిక"మని నెదర్‌లాండ్స్ విదేశాంగ శాఖ నేడు ఖండించింది.

సమావేశాన్ని వాయిదా వేయాలని ప్రపంచ బ్యాంకే నిర్ణయించినదనీ, నెదర్‌లాండ్స్ దానికి అంగీకరించినదనీ విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నారు.

విద్యా వ్యవహారాల సంఘం మద్రాసు రాష్ట్ర పర్యటన

న్యూఢిల్లీ, జూలై 22

విద్యావ్యవహారాల సంఘ సభ్యులు ఈనెల 26వ తేదీనుంచి 31వ తేదీవరకు మద్రాసు రాష్ట్రంలో పర్యటన జరుపుతారు. వీరు బాలురు బృందాలుగా విడిపోయి మూడురోజులపాటుమద్రాస్, కోయంబత్తూరు, అన్నామలై నగర్, మధురై నగరాలు సందర్శించి వస్తారు. జూలై 29వ తేదీనుంచి మూడురోజులపాటు మదురైలో సమావేశమవుతారు.

మద్రాసులో పర్యటించే బృందం మద్రాసు, విశ్వవిద్యాలయం, ప్రెసిడెన్సీ కళాశాల మద్రాసుక్రైస్తవ కళాశాలను కూడా సందర్శిస్తుంది. ఈ బృందం మహిళాపాలిటెక్నిక్ కళాశాలను, గిండీలోని సెంట్రల్ పాలిటెక్నిక్ కళాశాలనూ, క్యాగరాజనగర్ లోని విద్యోదయా కాలేజీనూ, పాఠశాలనూ, ఎస్.ఐ.ఇ.టి మహిళా కళాశాలనూ, బడిపిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసిన మూడు కేంద్రాలనూ సందర్శిస్తారు, గ్రామ ప్రాంతాలలోని బాల్వాడీలను సందర్శించడం జరుగుతుంది.

"అలహాబాద్ డి.సి.సి. ఆఫీసు ఆక్రమణకు రౌడీ చర్యలు"

యు.పి. మంత్రివర్గ పతనంపై ప్రధానికి ఫిర్యాదు

అలహాబాద్, జూలై 22
(యు ఎన్ ఐ)

ఉత్తర ప్రదేశ్‌లోని అలహాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయాన్ని "అలవంతం"గా స్థానికపరిపాలనకు మంత్రివర్గ పతనం కారు "రౌడీ చర్యలు"కు పాల్పడ్డారని ఫిర్యాదుచేస్తూ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రికి డి. సి. సి. అధ్యక్షురాలు శ్రీమతి బహుగుణ తంతి వేసారు.

ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ లలిత్ సేన్‌కు, యు. పి. సి. సి అధ్యక్షుడు శ్రీ కమలాపతిత్రిపాఠీకి కూడా ఆమె ఫిర్యాదు చేసారు.

దీర్ఘకాలఆహారవిధానం

(1వ పేజీ తరువాయి)

ప్రాంతాలను దృష్టిలో మంచుకొనిగాక మొత్తం దేశపు సమష్టి శ్రేయస్సు దృష్ట్యా ఆహార సమస్యను ఎప్పుడూ పరిశీలించాలని శ్రీ శాస్త్రి వక్కాణించారు.

దేశంపెక్కు కష్టాలను యెదుర్కొనవలసిన సమయంలో ఆహార శాఖకు సంబంధించిన యాజమాన్యం వెంటనే సుసంఘటిత కార్యాచరణకు పూనుకోవడం మిక్కిలి అవసరం.

దేశంలో ప్రధాన ధాన్యాలు ఇతర కష్టాలు ఎన్నిటిపై నా కాలాను పహించడానికి కాను సిద్ధంగా ఉన్నానని శ్రీ శాస్త్రి చెప్పారు కాని నేనొక్క వ్యక్తిగానో లేక నేనొక్క ప్రత్యేక ప్రాంతంగానో మిండిలేక జాతీయపరంగా కాను పహించనని అయన వక్కాణించారు.

ఈ సందర్భంలో మిగులు రాష్ట్రాలు సైతన్యస్ఫూర్తితో వ్యవహరించి తరుగు రాష్ట్రాల అవసరాలను ఆదుకోవాలని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు. ఏ రాష్ట్రమైనా సంకుచిత దృక్పథంతో వ్యవహరించడానే పరమావధిగా వెంటనే స్వభావాన్ని అయన తీవ్రంగా విరమించారు.

మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలు ఆర్థికంగా లాభదాయకమైన పంటలను విస్తరించి, ఆహారరంగంలో స్వయం సమృద్ధిని సాధించాలనే జిజ్ఞాసతో ఆహారపైరులను ప్రారంభించడం వల్ల దేశీయార్థిక విధానానికి అధిక ప్రమాదం కలుగుతుందని అయన హెచ్చరించారు.

నిర్దిష్ట కాలపరిమితి గల దీర్ఘకాలిక ఆహార విధానాన్ని ప్రభుత్వం రూపొందించ వలసిన సమయం ఆసన్నమైందని ప్రధాని చెప్పారు.

ఆహారశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం ప్రసంగం

కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం దేశంలోని ఆహార పరిస్థితి సమీక్షిస్తూ సమావేశంలో పాల్గొనే ముఖ్యమంత్రులు పరిశీలించదగినవి కొన్ని ప్రత్యామ్నాయ సూచనలు చేశారు.

ఒక్కొక రాష్ట్రాన్ని ఒక్కొక మండలంగా రూపొందించే విధానాన్ని కొనసాగించాలా లేక అంతాన్ని దేశమంతటా ఆహారధాన్యాలను సమానంగా పంచిపెట్టే విధానాన్ని, గరిష్ట, కనిష్ట ధరలు నిర్ణయించే సందర్భంలో అనుసరించవలసిన మార్గాలు, చట్టబద్ధమైన రేషనింగు ప్రవేశపెట్టడం మొదలైన అంశాలను ముఖ్యమంత్రులు పరిశీలించాలని శ్రీ సుబ్రహ్మణ్యం కోరారు.

కొన్ని రాష్ట్రాలు, ప్రముఖ ఆహార మండలాలు కొనసాగకూడదని భావించే పక్షంలో, ఏ ప్రత్యామ్నాయ మార్గాలు రూపొందించాలో వివరిస్తూ ముఖ్యమంత్రులు తమ అభిప్రాయాలను కచ్చితంగా, నిర్మొహమాటంగా చెప్పాలిందలని కేంద్ర ఆహార శాఖ మంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రుల పరిశీలనార్థం అయన మరొక ప్రతిపాదనను సూచించారు అత్యవసరమైతే ఆధిక జనాభా గల పట్టణాలలో చట్టబద్ధమైన రేషనింగు ప్రవేశపెట్టి అక్కడ కౌశడిపోల ద్వారా నియ్యం పంపిణీ చేయాలని ఇటువంటి విధానం కొరతప్రాంతాలలోనే కొనసాగించాలని కోరే బదులు మిగతా దేశమంతటికి పేర్చాలి మండలంగా ఏర్పడ్డ యింటేవిధానాన్ని పరిశీలించాలని ఆయన అన్నారు.

నియ్యం రేషన్ మనీషిఒకరినిరికొన్నులకు హెచ్చించాలని కేరళ గవర్నరు చెప్పారు ప్రస్తుతం ఇస్తున్న రేషన్ ఇంతకంటె తక్కువగా వుంది.

పత్రికా ప్రతినిధులతో ఆహార శాఖ మంత్రిగోష్ఠి

వ్యవసాయ ధరల సందర్భంలోనియమించిన జాంత్‌వాలా కమిషన్ చేసిన సిఫార్సులను ముఖ్యమంత్రులుపరిశీలించారని మాతవ ఆహార విధానాన్నిదూరాలోచించే సందర్భంలో మాతవరకా నియమించిన మంత్రుల ఉప సంఘం కమిటీ ఈ సిఫార్సులను సమగ్రంగా పరిశీలిస్తుందని ఆహార శాఖ కేంద్రమంత్రి పత్రికా ప్రతినిధులకు చెప్పారు. మాతవవిధానం ఒకే సంవత్సరాల వరకు అమలులో వుంటుందని కూడా అయన తెలుపుతూ 1965-66 వ సంవత్సరానికి అనుసరించే విధానాన్ని ప్రత్యేకంగా పేర్కొన్నారు తరుగు రాష్ట్రాలలో ఎంతవరకు తరుగు ఉన్నది,మిగులు రాష్ట్రాలలో ఎంతవరకు మిగులు అనేది ఎక్కువ శాస్త్రీయ కోణంగా మంత్రుల కమిటి అంచనా వేస్తుందని ఆహార శాఖ మంత్రి వక్కాణించారు.

ఇటువంటి అంచనాలను నిపుణుల సంఘం రూపొందించే సందర్భంలో ఎంత మిగులు లభించేది, ఎంతలోటు ఏర్పడేది కచ్చితంగానిర్ణయించడానికి వీలుకలుగుతుంది. దానికి అనుగుణంగా సమాసంగా పంపిణీ చేయడానికి పాధ్య మౌతుంది.

రైతులకు సరసమైనధరలు నిర్ణయించడం, కౌశ ధరలకు నియ్యం పప్పు సంగా పంపిణీచేయడం అనే రెండు పక్షాలవాదాలపైన ఆహార విధానం ఆధారపడివుండాలని శ్రీ సుబ్రహ్మణ్యం సూచించారు.

కౌశడిపోల నిర్వహణ అంశంత్వ యోగదారులకు రక్షణ హైకమిషనర్ ముఖ్య మంత్రుల వద్ద విషయంలో ప్రాయపడ్డారు. గత ఆరు సమావేశాలలోనే కౌశడిపోలలో వివిధ రాయి 1961వ సంవత్సరాన్ని ఆధారవర్షంగా లక్షల టన్నులు 12 పూర్తిగావడానికి టన్నులు నియ్యంసరమైనది పాకిస్తాన్ చేసినాయి. ఇదే పద్ధతి అక్రమంగా ప్రతి కూడా 1961లో సంవత్సరంలో అభివృద్ధి జరిగిన దాని ఆహారశాఖమంత్రి శ్రీ తిప్పేలోగా పేర్కొన్నారు. రాష్ట్రాలకు నిర్ణయించిన పాకిస్తాన్ తరుగురాష్ట్రాలు అదనపు విదేశీ వ్యవ అధికంగా ఉన్నాయని పేర్కొనింది. అంతే అంగీకరించారు.

పంచిన పాకిస్తాన్ ధాన్యసేకరణ విషయం పాలో కార్ ఒరిస్సా రాష్ట్రాలకు నిర్ణయకూడదని లక్ష్యాల మేరకు సేకరణ జరుగుతున్నది శ్రీ సుబ్రహ్మణ్యం వక్కాణించారు ఫలితంగా మిగులు రాష్ట్రాలకూటికి నిర్ణయించిన లక్ష్యాలపరిమితికి ధాన్యంసేకరణ చేయడం పక్షంలో తరుగురాష్ట్రాల అవసరాలను కేంద్రప్రభుత్వం తట్టుకోవడం దుష్కార్యమౌతుందని అయన చెప్పారు.

అగ్నిప్రమాదంలో ముగ్గురు పిల్లల దుర్మరణం

మద్రాసు, జూలై 22 (యు.ఎన్.ఐ)

నేటి ఉదయం ఇక్కడ సంభవించిన ఒక అగ్నిప్రమాదంలో ముగ్గురు పిల్లలు మరణించారు. నూరుకుపైగా గుడిసెలు దగ్ధమైనవి

ఈ ముగ్గురు పిల్లలు రెండేళ్ళకుపైన వీడు వంపత్సరాలకు లోపువారు.

పిల్లలను ఇంట్లో ఉంచి తాళంవేసి తల్లిదండ్రులు పనులకు వెళ్లారని, అల్లు ప్రమాదవశాత్తు నిప్పంటుకుని దగ్ధమైనదని అంటున్నారు.

ప్రమాదంలో గాయపడిన మరో ఐదుగురిని రాయపేట ఆస్పత్రి చేర్చారు.

పరిశోధనకు హెచ్ మొత్తాల కేటాయింపు సాధ్యం కాకపోవ

న్యూఢిల్లీ జూలై 22

పత్తర ఆర్థిక ఫలితాలగల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్లానింగ్ కమిషన్ పథకాల వ్యవహారాల బృందం సూచించినట్టు తెలుస్తోంది పరిశోధనకు పరిమిత పరిధులు లభించవచ్చునని, ఇలాటి విషయాలను నిష్పక్షపాతంగా గట్టిపరచుకోవడం కమిషన్ సూచి

గాంధీ ఆస్పత్రివెనుక స్థలంనుండి నూరు గుడిసెల తొలగింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
సికిందరాబాద్, జూలై 22

నగరంలోని గాంధీ ఆస్పత్రి వెనుక వున్న స్థలంలో అక్రమంగా నిర్మించిన వంద గుడిసెలను హైదరాబాదు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులపై రెవెన్యూ సిబ్బంది నేడు పడగొట్టింది. గుడిసెలు పడగొట్టడానికి రెవెన్యూ ఉద్యోగులు గైకొంటున్న చర్యలకు ఆటంకం కలిగించడానికి కొందరు గుడిసెల వాసులు ప్రయత్నించారు.

రెవెన్యూ అధికారులు గైకొన్న చర్యలవల్ల నిరసన ప్రదర్శన జరిపారు. తర్వాత కలెక్టర్ కార్యాలయానికి ఊరేగింపుగా వెళ్ళారు. తమకు పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం ఏర్పాటు జరిగేవరకు గుడిసెల తొలగింపు చర్యలు నిలుపుదలచేస్తూ ఉత్తర్వులు జారీచేయవలసినదని కోరుతూ గుడిసెల వాసులు హైదరాబాదు కలెక్టర్‌కు ఒక మెమొరాండాన్ని సమర్పించారు. పునరావాసం కల్పించేవర్యంతం తాము ఈగుడిసెలలో వుండడానికి అనుమతించవలసిందని వారు కలెక్టర్‌ను అభ్యర్థించారు. గుడిసెలవాసులు జరిపిన ఊరేగింపునకు శ్రీ పొంబమూర్తి శ్రీ మైసయ్య (గుడిసెలవాసుల సంఘ అధ్యక్షుడు) నాయకత్వం వహించారు.

రెవెన్యూసిబ్బంది, గుడిసెలను తొలగిస్తున్న సమయంలో శాంతిభద్రతలను పరిరక్షించడానికై పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ మహ్మద్ ఫకీర్ అహ్మద్ మహంకాళి పోలీసుస్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటరామా రెడ్డి మార్కెట్ పోలీసుస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ గురుచరణ్ సింగ్ ఆధ్వర్యంలో పుండి ఆక్కడ శాంతిభద్రతలను పరిరక్షించారు.

బాల్వాడీ ప్రజాశిక్షణ శాలలో గాంధీ ఆస్పత్రి నిర్మాణానికిఇండ్లునిర్మించడానికై ఆస్పత్రి అధికారులు గెడిసెలఆక్రమణలోవున్న ఈ స్థలాన్ని కోరినట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు రష్యా పత్రిక సలహా

మాస్కో, జూలై 22 (యు ఎస్. ఐ. డి.ఎ.)

పాకిస్తాన్ పశ్చిమ దేశాలకు అనుకూలమైన విధానాలను అవలంబించినట్టు కాకుండా స్వతంత్ర విధానాన్ని అనుసరిస్తున్నదని ఒక సోవియట్ పత్రిక నేడు అభిప్రాయపడింది.

ఆసియ విధానాన్నే అనుసరించవలసిందిగా ఈ పత్రిక పాకిస్తాన్‌కు సలహా ఇచ్చింది.

పశ్చిమ దేశాల విధానాలకు అనుగుణంగా పాకిస్తాన్ నిర్ణయాలు చేసుకుంటే రాజకీయంగా ఏకాకి కావలసి వస్తుందని ఈ పత్రిక పాకిస్తాన్‌ను హెచ్చరించింది

కెన్యాలోని చైనా విలేకరి బహిష్కరణ

నైరోబీ జూలై 22 (పి. టి. ఐ)

కెన్యాలోని చైనా వార్తాసంస్థ విలేకరి వాంగ్ ట్సు మింగ్ 24గంటలలో దేశంవిడిచి వెళ్ళాలని కెన్యా ప్రభుత్వం ఆదేశించింది.

కంబోడియాకు చైనా ఆయుధాల రవాణా

వాషింగ్టన్, జూలై 22 ఎ.యఫ్.పి

మెషీన్ గన్లు శతఘ్నులు విమానవిధ్వంసక శతఘ్నులు చైనా కాంబోడియాకు ఆయుధాల సరఫరా మూడవ కిస్తా క్రింద రవాణా చేసింది.

ఈ ఆయుధసామగ్రిని కాంబోడియా అధినేత సిహానౌక్ తిరిపర్వత స్థావరంవద్ద అధికారికంగా స్వీకరించారు.

చైనా సమకూర్చిన చిన్నఆయుధాల మరమ్మతు కర్మాగారాన్ని కూడా సిహానౌక్ ప్రారంభించారు. క్రిందటి నెల అల్జీరియాలో వాయిదాపడిన ఆఫ్రో ఆసియా దేశాలమహాసభకు హాజరు కావాలని ఆ దేశాలను కాంబోడియా కోరదలచినట్టు అయన చెప్పారు అమెరిక

రష్యా నుండి కేరళకు నౌకలో బియ్యం రవాణా

ఎర్నాకులం, జూలై 22 పిటిఐ

6900 టన్నుల ఆంధ్ర బియ్యాన్ని తీసుకుని "గోవింద జయంతి" నౌక నిన్న కొచ్చిన్ రేవు చేరుకున్నది.

ఆహార ధాన్యాల కార్పొరేషన్ నౌకద్వారా ఆంధ్రప్రదేశ్ నుండి కేరళకు బియ్యం పంపడం ఇది తొలి సారి. ప్రయోగాత్మకంగా ఈ విధంగా పంపి చూశారు. కొచ్చిన్ రేవులో ఈ నౌకలోని సరుకు దింపే బాధ్యత కూడా కార్పొరేషన్ నిర్వహిస్తున్నది.

జకార్తాకు అమెరికన్ కంపెనీ పరికరాల అమ్మకం సబబేనట

వాషింగ్టన్, జూలై 22 (ఎపి)

ఇండోనేషియాకు ఒక ప్రైవేట అమెరికన్ కంపెనీ విద్యుత్ పరికరాలను సరఫరాచేయడం మలేసియాపై జరిపే యుద్ధచర్యలను సమర్థించడంవంటిదని భావించలేదని అమెరికా మలేసియాకు తెలుపుతున్నది. ఇండోనేషియాకు అమెరికన్ కంపెనీ యుద్ధపరికరాల అమ్మకంపై మలేసియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి.

ఐ.ఎన్.టి.యు.సి సమావేశం

న్యూఢిల్లీ, జూలై 22 యు ఎన్ ఐ

ఐ.ఎన్.టి.యు.సి. 40 వ వార్షిక సాధారణ సమావేశం వారణాసిలో ఈ నెల 80వ తేదీనుండి జరుగుతుంది.

కోవన్ అడ్డి నెవ్స్, ప్రభుత్వరంగంలో పారిశ్రామిక సంబంధాలు, వేతనాలలోర్డుల విధేయీకరణ, పారిశ్రామిక వివాదాల విధి దేవవరణ ధరల పెరుగుదల మొదలైన అంశాలపై చర్చ జరుగుతుంది.

ఒక పొగ్గు గనిలో ప్రమాదం

ఒక పొగ్గు గనిలో ప్రమాదం సంభవించి ఇద్దరు కార్మికులు మృతి చెందారు. గత శనివారం ఈ ప్రమాదం జరిగింది.

ఆ.ప్ర. ఎలక్ట్రికల్ సూపర్వైజర్ల సంఘం

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ సూపర్వైజర్ల సంఘం అధ్యక్షులుగా శ్రీ వేణుగోపాల్‌ను ఎన్నుకున్నారు.

ఆ.ప్ర. ఎలక్ట్రికల్ ఇంజనీర్లు

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ల సంఘం అధ్యక్షులుగా శ్రీ జాఫర్ అలీ ఎన్నికయ్యారు.

గాంధీ సెంటర్ ప్రెస్ ఎడిటర్ బ్రైన్స్ ప్రెస్‌క్లబ్ సందర్శన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 21

ప్రపంచ పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడంలో భారతదేశం లోని విద్యావేత్తలే ఇతర దేశాల వారికన్నా మెరుగని రష్యన్ టైమ్స్ సంపాదకుడు అన్నారు.

వార్తా పత్రికలకు సంబంధించిన సమాచార సరఫరాకు సంబంధించిన సమాచార సరఫరాచేసే అంతర్జాతీయ వార్తా సంస్థ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ రసెల్ బ్రైన్స్ నేడు ప్రెస్ క్లబ్‌లో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

అమెరికాలోని వార్తా పత్రికలకు తెలివిగలిగిన పెద్ద పోటీ అని ఆయన అన్నారు.

ఆలిదలిఖాన్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

విమానయానంలో కాంగ్రెస్ కార్యదర్శి సామగ్రి గల్లంతు

బెంగుళూరు, జూలై 21 (పిటిఐ)

ఢిల్లీనుండి బెంగుళూరుకు విమానంలో వస్తుండగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి మణియన్ నేడు కొంత సామాను పోగొట్టుకున్నారు.

ఎఐసిసికి సంబంధించిన కొన్ని ముఖ్యమైన పత్రాలుకూడా పోయిన బాటలో ఉన్నాయని పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు.

ఇండియన్ ఎయిర్ లైన్స్ వారికి కూడా ఆయన ఫిర్యాదు చేసారు.

ముత్యాలమ్మ దేవాలయ కమిటీ కార్యవర్గం ఎన్నిక

సికింద్రాబాద్ జూలై 22

ఏకట్‌లోని ముత్యాలమ్మ దేవాలయ కమిటి వార్షికసర్వ సమావేశంలో ఈ క్రింది వారు కార్యవర్గానికి ఎన్నికైనారు.

శ్రీ సి.ఎస్.నరసింహాచార్యులు శ్రీ ఎన్.ఇ. నరసింహా, కార్యదర్శి శ్రీ కె.వి. లక్ష్మీపతి కోశాధికారి సిరిగారా యితరులు ఎనిమిది మంది సభ్యులు కూడా కార్యవర్గానికి ఎన్నికైనారు.

నగరంలో హోమ్ గార్డుల భర్తీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూలై 21

మున్సిపల్ కౌన్సిలర్లుకార్పొరేటర్లు వ్యాయవాదులు బ్యాంకు ఉద్యోగులు కూడా ఇటీవల రిక్రూట్ చేసిన 12 అదనపు కంపెనీల హోమ్ గార్డులలో చేరారు. ఒక్కొక్క కంపెనీలో 110 మందివున్నారు ఉంటారు

కొత్తగా రిక్రూట్ అయిన యీ హోమ్‌గార్డులకు రేపటినుండి (కేంద్రాలలో శిక్షణ ప్రారంభమవుతుంది 87 మందిమహిళలుకూడాహోమ్‌గార్డులలో చేరారని వీరికి ఆంధ్ర యువతీ మండలిలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పోలీస్ అసిస్టెంట్ కమిషనర్ (హోమ్ గార్డ్స్) శ్రీ ప్రకాశ్‌సింగ్ చెప్పారు

ఈపరి ఇరిగిన రిక్రూట్ మెంటులో బ్యాంక్ ఉద్యోగులు అధిక సంఖ్యలో చేరారని కొంత మంది కాంట్రాక్టర్లు కూడా హోమ్ గార్డులలో చేరారని ఆయన చెప్పారు హోమ్ గార్డుల సంఖ్య 20 కంపెనీల వరకు పెరిగినది.

వికారాబాదులో వినియోగదారుల సహకార స్టోర్సు

కేంద్రప్రభుత్వ సహాయానికై విజ్ఞప్తి

వికారాబాద్ జూలై 22

స్థానిక జవహర్ వినియోగదారుల సహకార స్టోర్సు కార్యదర్శి శ్రీ మార్గం విశ్వనాథం, సహకార సంస్థ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఎమ్. పాపారావు ఇక్కడకు వచ్చిన సందర్భంలో. వినియోగదారుల స్టోర్సుకు కేంద్రప్రభుత్వ ఆర్థిక సహాయం అందించే విషయంపై అయనసమక్షలో చర్చలు జరిపారు

ఈ విషయంపై చర్చ తీసుకుంటారని శ్రీ పాపారావు చెప్పారు

శ్రీ పాపారావు ఇక్కడి సహకార మార్కెటింగ్ సొసైటీని నల్ రిజిస్ట్రార్ అఫీసులను ఈ నెల 19, 20 తేదీలలో తనిఖీ చేశారు.

ఫ్రెంచిమంత్రి పెకింగ్ యాత్రకు వియత్నాంతో సంబంధం లేదు

పారిస్, జూలై 22 (యు.ఎస్ ఐ)

ఫ్రెంచి సాంస్కృతిక వ్యవహారాల మంత్రి అండ్రిమాల్రాక్స్ పెకింగ్ పర్యటన వియత్నాంతో సంబంధంలేదని ఫ్రెంచిసమాచార శాఖ మంత్రి నిన్నప్పట్టిక్రరించారు.

మరి రెండేళ్ళ వరకూ ఎరువుల కొరత

కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

మద్రాస్, జూలై 21 (యు ఎన్ ఐ)

వచ్చే సంవత్సరంలోనైనా ఎరువులు అధికంగా సరఫరాఅయి అవసరాలు తీరించడ లేదనీ ఆతరువాత సంవత్సరం కూడా రువుకొరతఉంటుందని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు ఇక్కడ తెలిపారు.

ఎరువుల సరఫరా పరిస్థితి తో సహా ఆహార సమస్యకు సంబంధించిన అన్ని విషయాలపై ముఖ్యమంత్రుల సమావేశంలో రేపు చర్చ జరుగుతుందని పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు ముఖ్యమంత్రుల సమావేశం రేపు బెంగుళూరులో జరుగనున్నది దేశంలో నిషేధ పట్టణాలన్నిటిలో పట్టబద్ధమైన రేషనింగ్ ప్రవేశపెట్టే విషయంపై కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు

ఎఐసిసి సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం శ్రీ సుబ్రహ్మణ్యం నేటి రాత్రి ఇక్కడినుండి బెంగుళూరు వెళ్ళారు. ఆయన నేటి ఉదయమే ఇక్కడకు వచ్చారు

తిరిగి ఢిల్లీ వెళ్ళేముందు ఈ నెల 26వ తేదీన ఆయన త్రివేంద్రం వెళతారు.

భావాత్మక నాటకం లక్షణాలు

అడపా వివరణ

హైదరాబాద్ జూలై 22

సాంఘిక నాట్య విద్యాలయంలో 19వ తేదీన ఏర్పాటైన ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమంలో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఇంగ్లీషులాళ్ళ రీడరుగా పని చేస్తున్న డాక్టర్ అడపా రామకృష్ణారావు "భావాత్మక నాటకం" గురించి ప్రసంగించారు. వక్త పరిచయం చేస్తూ నాట్య విద్యాలయ డైరెక్టరు శ్రీ పి. ఆర్. కృష్ణ డాక్టర్ అడపా విద్యాధికులని చక్కటి విమర్శకుడు నాటకకర అని అన్నారు

శ్రీ అడపా రామకృష్ణారావు తమ ప్రసంగాన్ని గెలిలియో జీవిత విశేషాలతో పారంభించారు గెలిలియో జీవితాన్ని ఆధారం చేసుకుని ప్రసిద్ధ బర్మను రచయిత బెర్టోల్ బ్రెచ్ట్ తన పద్ధతిలో నాటకం వ్రాశాడని అది భావాత్మక నాటకానికి అంటే థీసిస్ ప్లే - చక్కటి ఉదాహరణ అని చెప్పారు శాస్త్రవేత్త తన విధ్యుక్త ధర్మాన్ని సరవేర్చాలని రచయిత ప్రతిపాదిస్తాడ నాటకంలో అన్నారాయన

"ఈ భావాత్మక నాటకంలో నాటకకర్త తాను విశ్వసించే వాదాన్ని ప్రముఖంగా ప్రకటించి సమర్థించడానికి ప్రయత్నిస్తాడు. దీనిలో రచయిత వ్యక్తం చేయదలచుకున్న భావానికి వాదనకు ప్రముఖ స్థానం వుంటుంది వాస్తవికత అన్నది దీనిలో ఎక్కువగా కానవస్తుంది రచయిత ఎట్టి సంభాషణ విధానాన్ని అవలంబించినప్పటికీ అది తన వాదాన్ని నిరూపించడానికే ఉపయోగించుకుంటాడు ఈ ప్రక్రియ నాటకాలకు పాశ్చాత్య దేశాలలో తగినంత ఆదరణ వున్నది ఇంతే వ్యక్తిగతం వున్నది ఒక వాదాన్ని ప్రతిపాదించడానికి రంగస్థలం తగిన వేదిక కాదని దీని వ్యతిరేకులు అంటారు. అంతేగాక ఒక సాంఘిక సమస్యను నాటకంలో ఇతివృత్తంగా తీసుకున్నప్పుడు రచయిత పూర్తిగా తన భావాలనే ప్రతిబింబించి తద్వారా పాత్రలను నిర్జీవమైనవిగా చేస్తాడని కూడా విమర్శిస్తారు వారు. నాటకంలో స్థాయి పాడై పోతుందని కూడా వారి స్తారు వారు దీన్ని బలపరచేవారు ఈ ప్రక్రియద్వారా ఒక సందేశాన్ని చక్కగా అందివ్వ వచ్చునంటారు జోలా, ఇబ్సన్, షా గాల్స్‌వర్థి మున్నగువారు చక్కటి భావాత్మక నాటకాలు వ్రాశారు తెలుగులో నిజం మా భూమి వంటిని ఇట్టి కోవకు చెందిన నాటకాలుగా పరిగణించవచ్చును" అన్నారు డా॥ రామకృష్ణారావు

శ్రీ వి. ఆర్. కృష్ణ వందన సమర్పణతో సభ ముగిసింది

రాష్ట్రపతితో ప్రధానిశాస్త్రి సమావేశ

న్యూఢిల్లీ, జూలై 22(యు ఎన్ ఐ)

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి నిన్న రాత్రి రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌తో సమావేశమైనారు.

శ్రీ శాస్త్రి నేటి ఉదయం బయలుదేరి బెంగుళూరులో జరిగే ఎఐసిసి సమావేశంలో పాల్గొనడానికి అక్కడికి వెళ్ళారు.

జార్జిబాల్ రాయబారంపై 'ప్రవ్దా' వ్యాఖ్య

మాస్కో, జూలై 22 (టాస్)

నాటో కౌన్సిల్ అధ్యక్షపదవి సమావేశానికి అమెరికా విదేశాంగశాఖ ఉపమంత్రి జార్జిబాల్ హాజరు కావడం, వియత్నామ్‌లో అమెరికన్ విధానానికి అట్లాంటిక్ కూటమి సహకారాన్ని సంపాదించడం కోసమేనని, పారిస్‌లోని "ప్రవ్దా" విలేఖరి బోరిస్ కొరోవ్ వ్యాఖ్యానిస్తున్నారు.

అమెరికా రాజ్యాలసమితి సమావేశం వాయిదా

వాషింగ్టన్ జూలై 22 (ఎ.పి)

బ్రెజిల్ లోనిరియోడిజనేరియాలోవచ్చే నెలారంభంలో జరగవలసిఉన్న అమెరికా రాజ్యాల సమితి సమావేశం ఈ సంవత్సరాంతానికి వాయిదావేయడమైనది డోమినికన్ రిపబ్లిక్ అంతర్యుద్ధంవల్ల ఈ నిర్ణయం చేసికొన్నారు.

ఉన్నిరగ్గుల ఎగుమతిపై నిర్బంధాలు

న్యూఢిల్లీ, జూలై 22 (యు ఎన్ ఐ)

వచ్చేనెల నుండి ఉన్ని తివాసీలు, బ్లాంకెట్లు,పోతరగ్గుల ఎగుమతులపై ప్రభుత్వం కొన్ని నిర్బంధాలు అమలు జరుపుతున్నది.

చండుపటలో ఉపాధ్యాయుల సమావేశం

చండుపట్ల జూలై 22

నల్లగొండ జిలాలోని చండుపట్ల గ్రామంలో పరిషత్తు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల కెలసర సమావేశాన్ని రాష్ట్రోపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ కె. రాంచంద్రారెడ్డి ప్రారంభించారు. విద్యా ప్రమాణములు దిగజారుట అనే విషయాన్ని గురించి చర్చ సాగింది విస్తారంలో పరిణామ ప్రమాణములు వెలయాల్సి వారికి ఉపాధ్యాయుల కృషి అధికారుల నిర్మాణాత్మకమైన పర్యవేక్షణ విద్యా పరికరముల సక్రమ సరఫరా విద్యార్థుల సంఖ్యతగ్గ లోపాటు అవసరమని పలువురు వక్కాణించారు. విద్యకు సంబంధించిన ప్రభుత్వ కమిటీలలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం ఉచిత గ్రంథములకు ప్రచురించాలని శ్రీ రాంచంద్రారెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయంతో ఉపాధ్యాయులు సమర్థించారు విద్యా ప్రమాణముల అభివృద్ధి ఉపాధ్యాయ కృషిపై ఆధారపడి వుంటుంది గనుక పాఠశాలల మౌలికవసతులకు సంబంధించిన సమస్యలు సంబంధించిన ప్రభుత్వానికి తక్షణ సమస్యగా గుర్తించవలసిన ఈ సమావేశంలో పలువురు అభిప్రాయ పడ్డారు

భారతదేశంలో నిక్కులకు ప్రత్యేక రాజకీయ ప్రతిపత్తి

హైదరాబాదు, జూలై 22

ఆంధ్రప్రదేశ్ నిక్కుల వాయకుడు సర్దార్ జస్వంత్ సింగ్ నిష్కర్ష. నిక్కులకు భారతదేశంలో స్వయం నిర్ణయ రాజకీయ ప్రతిపత్తి ఉండాలని చెప్పారు.

నిక్కులలోని అనేక రాజకీయ వర్గాలవారిని పార్టీలవారిని కలుపుకొని ఏర్పడిన కేంద్ర నిక్కులలోర్డు గతంలో పై విషయాన్ని గురించి లోగడ తీర్మానించి ఉన్నది

"మేమీ విషయం కాబాలసి కోరుతున్నామంటే ప్రత్యేక రాష్ట్రమే కోరుతున్నామని చెప్పటం. మారు పేరు పెట్టటమే అవుతుంది ఇది అనేక అపార్థాలకు కారణమవుతుంది" అని సర్దార్ జస్వంత్ సింగ్ ఒక ప్రకటనలో తెలియచేశారు.

మహేశ్వరం పాఠశాల విద్యార్థి సంఘం

మహేశ్వరం, జూలై 22

మహేశ్వరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, మాతన విద్యార్థి సంఘానికి శ్రీ ఎస్ సంగప్ప అధ్యక్షతన శ్రీ ఎస్. జగార్జునరెడ్డి ప్రారంభోత్సవముజరిపారు. ఈ సంఘమునకు గౌరవాధ్యక్షులుగ ఎస్. జగార్జునరెడ్డి, ముత్యాలపాటి రాజుగ శ్రీ యస్.వి వేణుగోపాలాచార్యులు, సహాయ సలహాదారుగ శ్రీ విఠల్ అధ్యక్షులుగ ఎస్ సోమప్పఉపాధ్యక్షులుగ యం. ప్రమీలాబాయి కార్యదర్శిగా క్రిష్ణయ్య ఉపకార్యదర్శిగ, లక్ష్మీనారాయణ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శిగ పి. సావిత్రి మొదలగువారితో ఎన్నుకోబడినది.

టాంజానియా, అమెరికా సంబంధాల అభివృద్ధి పట్ల నైరేరి సముఖత

పారిస్, జూలై 22

యు.ఎస్.ఐ.డి.పి.ఎ

టాంజానియా, అమెరికా దేశాల మధ్య మైత్రీ సంబంధాలు తప్పక అభివృద్ధి చెందుతాయని టాంజానియా ప్రెసిడెంటు జూలియస్ నైరేరి ఇక్కడ న్యూయార్క్ టైమ్స్ పత్రికా ప్రతినిధితో నిన్నటి రోజు జరిపిన ఇంటర్వ్యూలో చెప్పారు. తమ రాయబారిని త్వరలో వాషింగ్టన్ పంపదలచినట్టు నైరేరి మాచిలిచారు.

అరబ్ రిపబ్లిక్‌తో పూర్తిగా తెగతెంపులకు జర్మనీ నిర్ణయం

బాన్ (పశ్చిమజర్మనీ) జూలై 22 యు ఎన్ ఐ

ఐక్యఅరబ్ రిపబ్లిక్ గూర్చి బెర్లిన్‌లో కాన్సులేట్ - జనరల్ కార్యాలయం తెరవడంవల్ల అరబ్ రిపబ్లిక్‌తో పశ్చిమ జర్మనీకి గల దౌత్యసంబంధాలను పూర్తిగా తెగతెంపు చేసుకోగలదని విదేశాంగ కార్యాలయ ప్రతినిధులు చెప్పారు.

కైరో ప్రభుత్వ చర్యలకు ప్రతిచర్యలు గైకొనాలని పశ్చిమజర్మనీ మంత్రివర్గం యోచిస్తున్నదని బోన్ బర్గ్ ఫాక్‌పర్‌లోని అరబ్ దౌత్య కార్యాలయాలు అల్జీరియాలోని పశ్చిమజర్మనీ దౌత్య కార్యాలయాన్ని మూసివేయాలని అంశంపై చర్చిస్తున్నదనీ యీ వర్గాలవారు చెప్పారు

ఉభయ దేశాల మధ్య ఇప్పుడు కాన్సులేట్ స్థాయిలోనే సంబంధాలు ఉన్నాయి అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాసర్‌కు గుణపాఠం చెప్పాలని, కైరో అనుసరించిన విధానాన్ని అనుసరించకుండా ఇతర అరబ్ దేశాలను హెచ్చరించాలని బాన్ ప్రభుత్వం యోచిస్తున్నది

జమ్మికుంటలో ఆర్ట్స్, సైన్సు కాలేజి

హైదరాబాద్ జూలై 22

మాతనంగా రిజిష్టరైన విద్యాసంస్థ ఆదర్శ విద్యాసమితి కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట పట్టణంలో ఆర్ట్స్ సైన్స్ కాలేజిని నెలకొల్పించింది ఈ కళాశాల ఉస్మానియా విశ్వ విద్యాలయ నిబంధనలకు అనుబంధ కళాశాలగా ఏర్పాటు చేయబడింది అని శాసక సభ్యుడు కళాశాల కమిటి అధ్యక్షుడు శ్రీ కె వి నారాయణరెడ్డి ప్రకటిస్తున్నారు.

కాలేజి స్థాపనకు సంబంధించిన కార్యక్రమాలు పూర్తయినాయి. కాలేజిలో ప్రవేశించగోరే విద్యార్థుల నుండి వర్తమాన విద్యాసంవత్సరానికి ఇప్పుడు పి యు. సి. సైన్సు తరగతులకు పి యు సి ఆర్ట్స్ తరగతులకు దరఖాస్తులు స్వీకరించబడుతాయి. విద్యార్థులు కాలేజి కార్యాలయంలో వెంటనే తమ పేర్లు రిజిష్టరు చేయించుకోవాలి రాష్ట్రంలో ఉన్నతపట్ల క్రమాభివృద్ధి చెందుతున్న నవక్రీడ్ దృష్ట్యా కరీంనగర్ జిల్లా ప్రజలు జమ్మికుంటలో స్వయంకృషితో కాలేజి స్థాపనకు పూనుకోవటం ముదావహం

కళాశాల స్థాపనకృషి అశీర్వదించిన ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి ఆదర్శ విద్యాసమితి కృషిని వెల్లడించింది

కచ్ ఒప్పందం ద్వారా భారత-పాక్ దేశాల వివాదాల పరిష్కారం

భద్రతామండలికి పంపిన లేఖలో బి.ఎన్. చక్రవర్తి ఆశాభావం

ఐక్యరాజ్యసమితి న్యూయార్క్ జూలై 22 పిటిఐ

భారత-పాకిస్తాన్ దేశాల మధ్య ఇటీవల కుదిరిన కచ్ ఒప్పందం పరిశీలనగా ఉభయ దేశాల మధ్యగల వివాదాలు పరస్పరం కాగలవని భారతదేశం గట్టిగా నమ్ముతున్నదని భద్రతామండలికి ఇండియా తెలియచేసింది

జూన్ 7వ తేదీన పాకిస్తాన్ ప్రధాని లేఖ భారత ప్రతినిధి శ్రీ బి ఎన్ చక్రవర్తి సమాధానం వ్రాస్తూ, పై విధంగా పేర్కొన్నారు ఈ లేఖనునిన్న భద్రతామండలి అధ్యక్షులు శ్రీపాల్టన్ మెరోలోకు అందచేశారు పాకిస్తాన్ ఆరోపణలను వారాని, శ్రీ చక్రవర్తి ఖండించారు

ఏథెన్స్ ప్రదర్శనలలో ఒక విద్యార్థి మృతి, 60 మందికి గాయాలు

ఏథెన్స్ జూలై 22 (రాయిటర్)

గ్రీక్ రాజధాని ఏథెన్స్ నగరంలో గత శుక్రవారం జరిగిన విద్యార్థుల ప్రదర్శనలలో ఒక యువకుడు మరణించాడని, మరి 60 మందికి గాయాలు తగిలాయని తొలివార్తల ద్వారా తెలుస్తున్నది.

ప్రదర్శకులపై పోలీసులు కాన్నువాయువు బెళ్ళాలు పొయర శకటాలను మంటలు విరజిమ్మే గొట్టాలను ప్రయోగించారు, రాళ్లతో విదేశాలను పురస్కరించుకుని గతవారం రాజీనామా చేసిన పరిపాలనాధికారి తిరిగి ప్రధానిగా నియమించాలని కోరుతూ విద్యార్థులు భారీ ఎత్తున ప్రదర్శనలు జరిపారు

నినాదాలు వ్రాసిన అట్టలు ధరించిన విద్యార్థులు యూనివర్సిటీవద్ద, ప్రదర్శనలు జరిపారు. వారు మాతన ప్రధాని నివాసానికి వెళ్ళాలని ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డగించారు

గతశుక్రవారం జరిగినంత తీవ్రస్థాయిలో ప్రదర్శనలు యింతకు ముందు జరుగలేదు. ఇంత తీవ్ర స్థాయిలో రక్తపాతం కూడా ఇంతకుముందు జరుగలేదు.

సాయుధ పోలీసులు నగర వీధులలో గస్తీ తిరుగుతున్నారు. నిన్నటి ప్రదర్శనలలో 10 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీక్ మాతన ప్రధాని సోఫాస్ గత శుక్రవారం రేడియోలో ప్రసంగిస్తూ శాంతి భద్రతలను కాపాడవలసినదిగా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

అన్నామలైవిద్యార్థులకు రామస్వామి అయ్యర్ హెచ్చరిక

కుంబకోణం జూలై 22 (పి.టి.ఐ)

విశ్వవిద్యాలయంలో సమ్మెచేసే విద్యార్థులు వెంటనే విరమిస్తే గాని వారు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా కొనసాగడంలో అర్థంలేదని అన్నామలై విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి పి రామస్వామి అయ్యర్ నేడు ఇక్కడ చెప్పారు

"అన్నామలై విశ్వ విద్యాలయ విద్యార్థులు కొందరు నిజానికి సమ్మెకు సరవ్రాల ప్రచారానికి బాధ్యులని, పాలాయం కొరకై ఇతర కోట్ల జరిగిన విద్యార్థుల అరెస్టుపట్ల అసమ్మతి మాత్రంగా అధికసంఖ్యాకులైన విద్యార్థులు తమ తరగతులకు వెళ్ళడం మానివేశారు" డాక్టర్ రామస్వామి అయ్యర్ నేడు మద్రాసు నుండి జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

"విద్యారంగంలో క్రమశిక్షణ, అధ్యయనం పరిశోధనలపట్ల అచిన్నమైన ఏకాగ్రత రెండెన్సియల్ యూనివర్సిటీ ప్రధాన లక్షణమనే భావంతో విద్యార్థులు సమ్మెను ఇచ్చింగా వెంటనే ప్రసంగించి ఇటువంటి ప్రదర్శనలు చేయాలనే అభిప్రాయాన్ని విరమించుకోగానే అన్నామలై యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ గా కొనసాగడంలో అర్థం లేదు."

మాస్కోలో హారిమన్ చర్చలపట పశ్చిమ జర్మనీ ఆందోళన

బాన్ (పశ్చిమ జర్మనీ) జూలై 22(ఎ పి)

రష్యా వాయకులతో అవెరెల్ హారిమన్ సమర్థమైన చర్చలు జరపడం పశ్చిమ జర్మనీ వాయకులను ఆందోళనకు గురిచేస్తున్నదని అధ్యాయధాల ఆధిపత్యం విషయంలో తమ దేశానికి ప్రాముఖ్యత లేకుండా పోవచ్చునేమోనని వారు భీతి చెందుతున్నారు

మాస్కో చర్చలలో అమెరికా సంధాన కాయకారి హారిమన్ రెండు ప్రయోజనాలను సాధించాలని యత్నిస్తున్నారని ఇక్కడ భావిస్తున్నారు.

అధ్యాయధాల వ్యాప్తి విరోధానికి ఒక ఒప్పందం వియత్నామ్ శాంతి చర్చలపై రష్యా వైఖరి ఈ రెండు ప్రయోజనాల సాధనకు హారిమన్ కృషి సమస్తదని పశ్చిమ జర్మనీ అభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు

మాస్కో నుండి కర్ఫ్యూగా వెట్టి సమాధానం లేకపోయిన తక్షణ కృషిలో విజయం సాధించవచ్చునని కూడా వారు భావిస్తున్నారు.

దేశమంతటికీ ఒకే విధమైన మోటారు వాహనాల పన్ను

రాజ్యాంగాన్ని సవరించాలని రవాణా మంత్రిత్వశాఖ యోచన

న్యూఢిల్లీ జూలై 22(పిటిఐ)

దేశమంతటా మోటారు వాహనాలపై విధించి పన్నులేట్లను వాటిని వసూలు చేసేపద్ధతులను క్రమబద్ధం చేయడానికిగా రాజ్యాంగాన్ని సవరించాలని రవాణా మంత్రిత్వశాఖ పరిశీలించినది.

వివిధరాష్ట్రాలలోనూ మోటారు వాహనాలచట్టాలన్నింటినీ పార్లమెంట్ పరిధిలోకి తీసుకొనవలసేనని వాటిని క్రమబద్ధంచేయడం సాధ్యంకాదని అభిప్రాయపడటం జరిగినది ఇందుకు రాజ్యాంగాన్ని సవరించడం అవసరమవుతుంది

జూలై 27నుండి రెండు రోజుల పాటు న్యూఢిల్లీలో జరగనున్న యాత్రాభివృద్ధిమండలి సమావేశానికి సమర్పించడానికి మంత్రిత్వశాఖ ఒక మెమొరాండాన్ని సిద్ధపరచినది.

బందనకల్ గ్రామంలో 8వ తరగతి ప్రారంభానికి అనుమతి

బందనకల్ జూలై 22

స్థానిక పాఠశాలలో 8వ తరగతిని ప్రారంభించటానికి జిలా రిజిష్ట్రేషన్ అనుమతి ఇచ్చింది దీనికిగాను 700/- రూపాయలు ధరావతుకట్టిన్నట్లు. తుపాకుల వెంకటగౌడు ఈ తరగతిని ప్రవేశపెట్టటకుగాను కృషిచేశారు.

మహువా పట్టణంలో అధిక వర్షాలు

10 లక్షలు ఆస్తి నష్టమైనట్టు అంచనా

భావనగర్ గుజరాత్ జూలై 22 (పిటిఐ)

మహువా పట్టణంలో మొన్నరాత్రి ధారా పాతంగా వర్షం కురవడంతో పాటు గాలి వీచినందువల్ల ఒకరు మరణించారని 400కుటుంబాలవారు నిర్వాసులైనారని తెలుస్తోంది.

రెండు గంటలలో 8 అంగుళాలవర్షం కురిసింది రేవు పట్టణమంతా వరదమయమైంది సుమారు సిమెంటుతో కట్టిన 60 ఇళ్లు కూలి పోయినాయి దాదాపు 400 గుడిసెలు నీటిలో కొట్టుకొని పోవడం లేక మునిగిపోవడం సంభవించింది మునిసిపాలిటి నిర్మించిన సిమెంటు రోడ్డు వరద నీటివల్ల ధ్వంసమైపోయింది

రేవులో ఉన్న 6 నాటు పడవలు సముద్రంలోకి కొట్టుకొని పోయినాయి దాదాపు 10 లక్షలు విలువగల ఆస్తికి నష్టం కలిగి వుంటుంది మహువా పురపాలక సంఘం కుడుకి ఇంజనీరింగ్ కళాశాలయం విద్యార్థులు ప్రతినిధులకు చెప్పారు. వెంటనే రక్షణ కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన ఉత్తరువు జారీ చేశారు.

కళ్యాణిపేటలో స్త్రీ ఆత్మహత్య

ఎల్లారెడ్డి, జూలై 22

ఎల్లారెడ్డి తాలూకా కళ్యాణిపేట గ్రామంలో పద్మశాలి కులానికి చెందిన ఎర్ల యెంకవ్వ అనే 18 సంవత్సరాల స్త్రీ ఆమె ఇంటో ఉరి పోసుకుని మరణించినది. సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం ఎస్. ఎ అన్వారి దర్యాప్తు జరుపుతున్నారు.

ఐక్యరాజ్యసమితి శాంతినిధి

జెనీవా మార్క్, నార్వేల స్వచ్ఛంద విరాళాలు

ఐక్యరాజ్యసమితి జూలై 22 (ఎ పి)

ఐక్యరాజ్యసమితి శాంతినిధిలో ఏర్పడిన పదికోట్ల ఎనుబది లక్షల డాలర్ల లోటును భర్తీ చేయటానికిగాను జెనీవా మార్క్ నార్వేలు ఇచ్చిన 1,700,000 డాలర్ల విలువగల విరాళాన్ని ఐక్యరాజ్యసమితి ఉన్నతకార్యదర్శి శ్రీ ఉథాంట్ స్వీకరించారు.

ఐక్యరాజ్యసమితి ఆర్థిక ఇబ్బందులపై లోనుగాకుండా స్వచ్ఛందంగా 17,780,000 డాలర్లను విరాళంగా ఇవ్వనున్న ఆరుదేశాల్లోనూ, జెనీవా మార్క్ నార్వేలు ముందుగా ఈ విరాళాన్ని ఇచ్చాయి.

ఐక్యరాజ్యసమితి శాంతినిధి

జెనీవా మార్క్, నార్వేల స్వచ్ఛంద విరాళాలు

ఐక్యరాజ్యసమితి జూలై 22 (ఎ పి)

ఐక్యరాజ్యసమితి శాంతినిధిలో ఏర్పడిన పదికోట్ల ఎనుబది లక్షల డాలర్ల లోటును భర్తీ చేయటానికిగాను జెనీవా మార్క్ నార్వేలు ఇచ్చిన 1,700,000 డాలర్ల విలువగల విరాళాన్ని ఐక్యరాజ్యసమితి ఉన్నతకార్యదర్శి శ్రీ ఉథాంట్ స్వీకరించారు.

ఐక్యరాజ్యసమితి ఆర్థిక ఇబ్బందులపై లోనుగాకుండా స్వచ్ఛందంగా 17,780,000 డాలర్లను విరాళంగా ఇవ్వనున్న ఆరుదేశాల్లోనూ, జెనీవా మార్క్ నార్వేలు ముందుగా ఈ విరాళాన్ని ఇచ్చాయి.

వాణిజ్యభూమి

వేరుసెనగ తెలకపిండి ఉత్పత్తి పెంచుటకు ఎగుమతుల కోటాల నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 23

వస్త్ర అల్లికలు ఒకటవతేదీ నుండి పట్టుబట్టలు (అభివృద్ధి నిర్వహణ) నిబంధనలకు లైసెన్సులు కలిగిఉండి, లేదా అభివృద్ధి పరిశ్రమల కమిషనర్ ఆమోదం పొందిన ఉత్పత్తి - ఎగుమతి దారులకు మాత్రమే వేరుసెనగ తెలకపిండి ఎగుమతి చేయడానికి అనుమతి ఇయబడుతుందని విన్నవిస్తోంది. ఇక్కడ అధికారికంగా తెలియచేయబడింది.

గడచిన సంవత్సర కాలంలో సాంకేతికాభివృద్ధి శాఖ లైసెన్సు రేట్ జనరల్ ఆమోదించిన వేరుసెనగ తెలకపిండి ఉత్పత్తి మేరకు ప్రతిసంవత్సరం (జనవరి నుండి డిసెంబరు వరకు) ఆయా ఉత్పత్తిదారులకు ఎగుమతి కోటాలను నిర్ణయిస్తారు. ఉత్పత్తి తోడెరుగుదలతో పాటు ఎగుమతి కోటా లను కూడా పెంచే అవకాశం ఉంటుంది.

లండన్ మార్కెట్ లో బంగారం ధర పెరుగుదల

లండన్, జూలై 22

లండన్ బంగారం మార్కెట్ లో వేరు వేరు శాఖలు చాలా తీరుగా సాగాయి. గత కొన్ని సంవత్సరాలలోనూ ఇంత చురుకైన వ్యాపారం ఎన్నడూ జరగలేదు. గత వారం లో ప్రైవేటువారి వలనుండి బ్యాంకు బంగారానికి వచ్చిన గిరాకీనిమించి నేడు బంగారం ధర ఉన్నతస్థాయినందుకుంది.

గడజాన్ని వెలలుగా కమ్యూనిస్టు చైనా లండన్ బంగారం మార్కెట్ లో బంగారం విపరీతంగా కొనుగోలు చేస్తూండడం, వివిధ దేశాలలోని ద్రవ్యసంబంధమైన పరిస్థితులూ బంగారం ధరలో ఈ పెరుగుదలకు దోహదమిచ్చాయని తెలుస్తున్నది. ఒక ఔన్సు బంగారం ధర గత శనివారంనాటి ధరకంటె ఒక పెంటు పెరిగి 35 డాలర్లు 18-5/8 సెంట్లకు పెరిగింది. గత మంగళ్ 2వ తేదీ తరువాత బంగారంధర ఇంతమేరకు పెరగడం ఇదే మొదలు. అప్పట్లో ఫ్రాన్సు తన డాలర్ల నిధులను పెద్ద మొత్తాలలో బంగారంలోనికి మార్చడమే అప్పటి పెరుగుదలకు కారణము.

అమెరికా మూడించిన అంతర్జాతీయ ద్రవ్యసంబంధ సమస్యలను పరిష్కరించడం సమావేశంలో పాల్గొనవడానికి ఫ్రాన్సు విరాకరించడమే ఈ మారు పెరుగుదలకు కారణమని కూడా ఒక వర్గంవారు అభిప్రాయ పడుతున్నారు. ఈ కొనుగోలు దార్లలో కొంతమంది అంతర్జాతీయ బంగారం సమాఖ్యలో లేనికొన్ని బ్యాంకులని తెలుస్తున్నది. ఫ్రెంచి ప్రభుత్వ మూలంగా ఏర్పడిన అనందిగ్ధ పరిస్థితి ఆధారంగా వీరు కొన్ని నిధులను బంగారం రూపంలోనికి మార్చుకుంటున్నట్లు కనబడుతున్నది.

ప్రపంచ సెంట్రల్ బ్యాంకులన్నీ కలసి ఏర్పాటు చేసుకున్న అంతర్జాతీయ బంగారం సమాఖ్యకు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు మేనేజరుగా వ్యవహరించడం కారణంగా బంగారంలో ఈ వ్యాపారమంతా లండన్ బంగారం మార్కెట్ లో జరగడం సంభవిస్తున్నది.

ఆజమ్‌జాహి మిల్స్ ఉస్మాన్ షాహి మిల్స్ షేర్లధర తగ్గుదల

హైదరాబాదు, జూలై 22

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజీలో చెక్ స్టయిల్స్ జాబితాలో రెండు మిల్లు కాటాలలోనే లేదాలు జరిగి ఆజమ్‌జాహి మిల్స్ కాటాల [illegible]0 ఉస్మాన్ షాహిమిల్స్ [illegible] 8-75 తగ్గాయి.

[illegible] ధరలు (జూలై 22)

[illegible] జాబితా:-

[illegible]:- ఆజమ్ జాహి [illegible] 72-00; ఎం.ఎల్ [illegible]5 సిల్క్ 6-31;7 [illegible] 46-75; మార్కెట్ [illegible] గమార్ స్పిన్నింగ్ [illegible] చెక్ స్టయిల్స్ [illegible] 10-00, 4 [illegible] మెటల్స్ 11-81; [illegible] 20-00; [illegible] 5 కొంత [illegible] మోటెడ్స్ [illegible]ండ్రి 7-60 [illegible] మ్యాటి [illegible] లైజ్ [illegible] సింథె [illegible] డల్ [illegible] పజీ [illegible] భద్ర [illegible] 5 [illegible] 0 [illegible] సిస్ [illegible] 0 [illegible] సిల్క్ [illegible] డియన్ [illegible]

ఆటోఫిన్ లిమిటెడ్ 47-00 వెర్నూర్ పేపర్ 11-12 నిజామ్ సుగర్ 58-40.

గవర్నమెంటు సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1978) 97-25. 4 1/2 శాతం. (1974) 97-75 4 1/4 శాతం (1970) 97-00. (1972) 93-00. 4 శాతం (1967) 97-00. (1968) 97-00. (1969) 96-50, (1971) 96-25.

హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00. (1968) 97-00.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-00. 4 3/4 శాతం (1975) 94-00.

డిబెంచర్లు:-

తుంగభద్ర ఇండస్ట్రీస్ 7 శాతం 900-00.

ప్రిఫరెన్స్ కాటాలు జాబితా:-

నిజామ్ సుగర్ 5 శాతం 18-75 నిజామ్ సుగర్ 4 శాతం 15-00 వెర్నూర్ పేపర్ 6 శాతం 82-75, ఫిర్ సిల్క్ 6 శాతం 125-00 వజీర్ సుల్తాన్ 7 శాతం 89-76 వన్యమ్ సిమెంట్స్ 9.8 శాతం 100-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9.5 శాతం 100-00, సూర్యలక్ష్మి కాటన్ 9.5 శాతం 10-00 పెన్గన్ చెక్ స్టయిల్స్ 9.5 శాతం 100-00; ఆంధ్రా పాండ్రీ 9.8 శాతం [illegible]00, తెలంగాణా స్పిన్నింగ్ 9.3 శాతం 10-00,

రైలేలు:-

ఎన్.ఎస్. రైల్వే 5 శాతం 210-00 ఎన్.ఎస్. రైల్వే 6 శాతం 220-00.

యూనిట్ రేటు

బొంబాయి జూలై 22

జూలై 23వ తేదీన యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు అమ్మకపు ధర 10.15, తిరిగి కొనుగోలు ధర 10-00.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

ముగింపు ధరలు (జూలై 22)

టీల్స్:- [illegible] ఆర్డినరీ 153-25 ఇండియన్ లిరన్ 25-65

చెక్ స్టయిల్స్:- బొంబాయి డైయింగ్స్ 55-63 సెంట్రల్ ఇండియా 75 50, పెంచరి 644-50 ఇండియన్ సైడ్ అర్డినరీ 15-08, ఇండియన్ సైడ్ బాయిబా 1-54, కోహినూర్ 287-00, స్టాండర్డ్ 486-00 వ్యవేశ 222 00,

మిశ్రమజాబితా:- అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ 147-25, బేలాపూర్ సుగర్ 185-50, బొంబాయి బర్మా పాపర్ 46-50, బొంబాయి పెట్రోల్ 1-40, ఇండియన్ కాపర్ 2-48, దేశవల్ రేయాన్స్ 896-00, హిందుస్థాన్ మోటార్స్ 16-84 ప్రీమియర్ ఆటోమొబైల్స్ 88-70 ప్రీమియర్ కన్స్ట్రక్షన్ 196-50, సింధియా 14-40 కాకామిలిక్ 19-16, కాకా లోకో మోటివ్ 293-00, వోల్టాస్ 206-50, ముకుంద్ ఐరన్ 15-96 ఫటాన్ 151-25, కాకామిల్స్ 42-00, ఒరిస్సా సిమెంట్ 10-04, శివరాజ్‌పూర్ 16-00, కాకా ఆయిల్స్ 44-75, వాల్‌చంద్ నగర్ 153-00, విమ్‌కో 200-00.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, జూలై 22

(ముగింపు ధరలు)

క్లియర్డ్ సెక్యూరిటీలు - బిల్లా జనపవార 26-44 డన్‌లప్ రబ్బర్ 24-31, బుల్రాకార్ బొగ్గు 18-87, గెస్ట్ కీన్ విలియమ్స్ 21-25 హిందుస్థాన్ మోటార్స్ 16-66. ఇండియన్ ఇండియన్ కేబుల్ 81-94 ఇండియన్ అల్యూమినియం 29-50 ఇండియన్ కాపర్ 2-77. ఇండియన్ ఐరన్ 24-76 కేశోరామ్ ఇండస్ట్రీస్ 23-69, టిశ్యూ పేపర్ 32-80, చెక్ స్టయిల్ మిషన్ 22-45,

నాన్ క్లియర్డు సెక్యూరిటీలు:-

3 శాతం (1986) 54-00, 3 శాతం (1966-68) 97-65 3 శాతం (1970-75) 88-25, 4 శాతం (1970) 97-99.

బ్యాంకులు:- హిందుస్థాన్ కమర్షియల్ 10-00 హిందుస్థాన్ మర్కంటైల్ 22-25. యునైటెడ్ (10-00) 7-44.

కాటన్స్:- జయశ్రీ 12-06;

జూట్:- కానీనంజి 13-00; సౌత్ కరవపురా 8-19.

జనవరాలు:- అగర్వాలా 7-35: అలైయన్స్ 97-00; ప్రెసిడెన్సీ 2-87; వేవర్లీ 6-06.

మైనింగ్స్:- మెటల్ కార్పొరేషన్ 4-37.

కెమికల్స్:- ఇండియన్ ఎక్స్‌ప్లోజివ్స్ 22-69; కనోరియా 6-25,

ఎలెక్ట్రికల్:- కలకత్తా 14-25,

ఇంజనీరింగ్స్:- బర్ కంపెనీ 229-00 ఇండియన్ స్టీల్ అండ్ వైర్ 23-69. మెషినరీ మన్యుఫాక్చర్స్ 19-87,

మిశ్రమజాబితా:- కలకత్తా ట్రామ్ 9-81, రివర్ ఇండస్ట్రీస్ 7-53, గుడ్ ఇయర్ 16-87 కె.కె. సింథెటిక్స్ 11-25, ఇంటెక్ పైర్స్ 5-28 మార్టిన్ బర్న్ 24-12. మోటర్ డిస్ట్రిబ్యూటర్ 7-25, టి.వి.ఎస్. రోలింగ్ 20-56 ఫిలిప్స్ కార్బన్ 11-06, క్యాపిటల్ 108-50. యూనివర్సల్ ఎలెక్ట్రికల్స్ 7-19, ఉషా మార్టిన్ 14-19.

పేపర్ మిల్స్:- సెర్వూర్ పేపర్ 11-06 స్టాప్రోడక్ట్ 8-12, టిటాఘడ్ 8-50.

షిప్పింగ్:- ఇండియా స్టీమ్‌షిప్ 5-81.

టీ:- గోహపూర్ 10-56 హాటిఖరా 5-62, ఉడ్లకారి 18-00, టిర్రిహాన్నా 70-00

ప్రిఫరెన్స్ కాటాలు:-

జనవరాలు:- బిర్లా (ద్వితీయ) 95-50 ఎలెక్ట్రికల్స్:- కలకత్తా 7-06.

ఇంజనీరింగ్స్:- ఇండియన్ ఐరన్ 78-75, ఇంటెక్ పైర్స్ 95-00.

సుగర్స్:- కాన్పూర్ 120-00.

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన్: 41255

100కిలో గ్రాముల మార్కెట్

గురువారం, 22-7-1965

తెల్ల కొన్నలు	80-00	85-00
చట్టి కొన్నలు	66-00	68 00
పచ్చ కొన్నలు	66-00	68-00
పసుపు	85-00	125-00
కందులు	90-00	94-00
ఎర్రకందులు	76-00	80-00
పెసలు	90-00	96-00
మినుములు	74-00	76-00
శనగలు	120-00	128-00
ఉలవలు	62-00	64-00
వెల్లంపి	86-00	58-00
మిర్చి	160-00	210-00
చింతపండు	150-00	215-00
ఉల్లిగడ్డ	12-00	21-00
గోధుమలు	118-00	120-00
ఎర్రగోధుమలు	90-00	95-00
మక్కగోధుమలు	106-00	118-00
కుసుమలు	76-00	81-00
నువ్వులు	140-00	185-00
యిలాతిపలుకు	115-00	125-00
పేపర్	155-00	156-00
ఆముదాలు	86-00	88-00
ప్రత్తిగింజలు	52-00	54-00
పెద్దకందిపప్పు	125-00	129-00
చిన్నకందిపప్పు	115-00	116-00
మినప పప్పు	95-00	99-00
పెసరపప్పు	125-00	128-00
పెసగపప్పు	135-00	137-00
సిరిపెసగపప్పు	120-00	128-00
ధనియాలు	తూ 180-00	190-00
చింతపండు	102-00	105-00
మాసె (10కిలోలు)	29-00	29-50

బొంబాయి మార్కెటు

గురువారం, 22 7-65

పెండి రేటు	294-00
పుదీన	94-00
పాదరసం	5500-00
కర్పూరం	29-00
సీసం	495-00
రాగిముక్క	1060-00
తుత్తునాగం	520-00
తగరం	808-00
కొబ్బరి మాసె	49-00
మిరియాలు	229-00
లవంగాలు	860-00

నూనెగింజలు రేటు

వేరుసెనగ పెద్దవి	71-50
నిజాం	72-50
కోరమాండల్ రేటు	74-50
అవిసె చిన్నవి	60-00
అవిసె పెద్దవి	62-50
ఆముదాలు (మద్రాస్)	46-25
ఆముదాలు పెద్దవి	45-00
వేరుసెనగ నూనె	29-25
అవిసె నూనె	25-20
ఆముదము (మొదట)	21-00
ఆముదము (రెండు)	19-20

వ్యవసాయ కార్మికుని కనీసకూలి రూపాయి కంటె కూడా తక్కువ

న్యూఢిల్లీ, జూలై 22 (పి. టి. ఐ)

కొన్ని రాష్ట్రాలలో వ్యవసాయ కూలీలకు ఇచ్చే కనీసకూలి రూపాయి కంటె కూడా తక్కువని వ్యవసాయ కార్మికుల వేతనాలపై రూపొందించిన ఒక నివేదికలో పేర్కొన్నారు.

ఈ నివేదికను న్యూఢిల్లీలో జరుగనున్న ఒక సెమినార్ కు సమర్పిస్తారు.

రూపాయికంటెకూడా తక్కువకూలిని కనీసవేతనంగా కూడా నిర్ణయించిన రాష్ట్రాలివి

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మద్రాస్, ఒరిస్సా, రాజస్థాన్.

హైదరాబాద్ సేల్స్ అసోసియేషన్ సమావేశంలో రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టర్ యం. చెన్నారెడ్డి ఈ నెల 20వ తేదీన ప్రసంగించినప్పటి దృశ్యం.

పచ్చిపరిశ్రమలో యంత్రనిర్మాణం, వ్యవసాయరంగాలకు ప్రాధాన్యం

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కె. వెల్లడి

బొంబాయి జూలై 22 (యు ఎన్ ఐ)

యంత్రాల నిర్మాణం, వ్యవసాయ కార్యక్రమాల రెంటికీ కావలసిన ప్రణాళికలో అధిక ప్రాధాన్యం లభిస్తుందని, రానున్న ప్రణాళికకు సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఈ రెండేనని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు ఇక్కడ చెప్పారు.

పరిశ్రమల వ్యయపరిమితి, స్వరూపం మొదలైన ఇతర అంశాలు అంత ప్రధానమైనవి కావని ఆయన అన్నారు

ఆయన నేటి మధ్యాహ్నం ఇక్కడకు వచ్చి రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ పి సి భట్టాచార్యతో చర్చలు జరిపారు

భారత పరిశ్రమల వాణిజ్య మండలుల సమాఖ్య ప్రతినిధులతో కూడా ఆయన చర్చలు జరిపారు

పరపతి సౌకర్యాలపై నిర్బంధాలు, విదేశీ మారకద్రవ్యం కొరత, దిగుమతులపై డిపాజిట్లు మొదలైన అంశాలను గురించి పృష్టం చేసే నిమిత్తం తాను బొంబాయి వచ్చానని పత్రికా విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఆయన చెప్పారు.

పరపతి సౌకర్యాలపై నిర్బంధాలు విధించడాన్ని గురించి వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య ప్రతినిధులు ఫిర్యాదు చేసారనీ, ఈ నిర్బంధాల సడలింపువల్ల నిజంగా ఇబ్బంది కలిగితే ఆ విషయాన్ని తాను పరిశీలించగలనని చెప్పినట్లు ఆయన తెలిపారు. పారిశ్రామిక శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని ఇబ్బందులను తొలగించడానికి కొంత కృషి చేయగలమని ఆయన అన్నారు.

రూపాయి విలువ తగ్గించడంవల్ల తక్షణ సమస్యలు పరిష్కారం కావని ఆయన అన్నారు. దానివల్ల ఎగుమతులు హెచ్చవు మీద మిక్కిలి దిగుమతి చేసుకునే వస్తువుల ఖరీదు పెరుగుతుందని ఆయన వివరించారు.

దేశంలో ఉత్పత్తి పెరిగితే ముడి పదార్థాలు ఎక్కువగా దిగుమతి చేసుకోవడం అవసరమవుతుంది. విదేశీ మారకద్రవ్యాన్ని అధికభాగం దానికే హెచ్చించవలసి వస్తుంది. అందువల్ల పరిశ్రమలు కొంత కాలంవరకూ విదేశీమారకద్రవ్యం కొరత అలాగే ఉంటుందని ఆయన చెప్పారు.

అవసరాలను బట్టి కొన్ని పరిశ్రమలకు ప్రాధాన్యమివ్వడం అవసరమని ఆయన అన్నారు. ముందు వ్యవసాయ పరికరాల పరిశ్రమలకూ, తరువాత యంత్ర నిర్మాణ పరిశ్రమలకూ ప్రాధాన్యమిస్తానని ఆయన అన్నారు

నిర్ణీత వస్తువుల దిగుమతికై లైసెన్సులను మంజూరు చేయడం అవసరమని ఆర్థిక మంత్రి అన్నారు. ఏ కొత్త ప్రాజెక్టు యినప్పటికీ ప్రణాళికకు అనుగుణంగానే ఉండాలి ప్రయోజనం లేని ప్రాజెక్టులను ప్రారంభించరాదు. అయితే విదేశీ మారకద్రవ్యావసరం చాలా తక్కువగా ఉండే ప్రాజెక్టులను వెలగొట్టినవారైనా నిర్వహించుకోవచ్చునని ఆయన అన్నారు.

పత్తి లాంటి వేళ పథకాలనే చేపట్టడం అవసరమనీ కొన్ని కోట్ల రూపాయలు ఎక్కువ అవసరమైనా వెంటనే ఫలితాన్ని చేదిగా ఉంచేలాలునని ఆయన చెప్పారు. ప్రస్తుత ఆర్థిక ఇబ్బందులనుండి గట్టెక్కగలమని, తమకు పూర్తిగా విశ్వాసమున్నదని ఆయన అన్నారు.

పెట్టుబడిదారుల అభివృద్ధికి పనిచేయదలచారని ప్రశ్నించగా, పెట్టుబడి చాలా ముఖ్యమైనదని ఆయన చెప్పారు.

ద్రవ్యోల్బణాన్ని తగ్గించడానికి బ్యాంకు రేటు పెంచడం అవసరమనీ అటువంటి చర్యలు గైకొననిపక్షంలో ధరలు ఇంకా పెరిగి ఉండేవని ఆయన అన్నారు 1962 నుండీ ఉత్పత్తి పెద్దగా పెరగలేదు. అయితే పరిశ్రమలకు ఇచ్చిన రుణాల మొత్తంమాత్రం మూడురెట్లు పెరిగినది. దానిని నిరోధించడం అవసరం. ద్రవ్యోల్బణాన్ని నిరోధించడానికి కొన్ని చర్యలు గైకొనడం తప్పనిసరి అవుతుందని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాలను అక్రమంగా నిల్వచేస్తుండడం వల్లనే ధరలు పెరిగాయని యన అన్నారు

అధ్యర్థ యిజింగ్ కంపెనీల ఆదాయపు పన్నులకు సంబంధించిన నిబంధనలను రూపొందించడం మరికొంత కాలంలో పూర్తిఅవుతుందని ఆయనచెప్పారు

భోపాల్ లోని భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ఫ్యాక్టరీ విషయంలో కొన్ని పొరపాట్లు చేయడం జరిగినదని ఆయన ఒప్పుకున్నారు అయితే పరోపంవత్సరంలో కానీ సంవత్సరంన్నరలో కానీ ఫ్యాక్టరీ లో ఉత్పత్తి పెరగగలదని దేశానికి ఆ ఫ్యాక్టరీ గర్వకారణం కాగలదనీ శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు.

పార్టీ అధ్యక్ష ఎన్నికపై చీలిక నివారణకు నాయకుల ప్రయత్నం

బెంగుళూరు, జూలై 22 (యు ఎన్ ఐ)

కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ కామరాజ్ తిరిగి ఎన్నిక కాకుండా నిరోధించే నిబంధనను తొలగించాలని కోరుతూ ప్రతిపాదించతలచిన అవిశ్వాస తీర్మానంపై బలాబలాలను తేల్చుకునే పరిస్థితి పక్షపాతంకుండా చూడడానికి ఈ ఆఖరుక్షణంలో యత్నాలు జరుగుతున్నాయి ఈ విషయంలో "అవసరంగా పార్టీలో చీలికలు వస్తాయి" కాబట్టి అసలు ఈ తీర్మానంపై లాంఛనంగా ఎటువంటి చర్చ జరపరాదని కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో అధికసంఖ్యాకులు అభిప్రాయ పడుతున్నట్టు ఒకవర్గీయుడు అన్నారు.

కాంగ్రెస్ పార్టీలోని ఏ పదవికైనా ఒకసారికి మాత్రమే ఎన్నిక కావాలని హైదరాబాద్ సభలో చేసిన తీర్మానాన్ని రద్దుచేయాలా, లేదా అనే విషయంపై ఒకరి తరవాత మరొకరి అభిప్రాయాన్ని తెలుసుకోవచ్చు. దానికి గాను ఒక కమిటీని ఏర్పాటు చేసే అవకాశం ఉన్నది, ప్రధాని కాంగ్రెస్ అధ్యక్షుడు, మరో వర్గీయుడు ఉంటారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఈ అవధికారం తీర్మానంపై చర్చ జరిగితే మాత్రం శ్రీ యు తు లు మొరార్జీ దేశాయ్, జగజీవన్ రామ్ ఉభయులూ దానిని వ్యతిరేకిస్తారని వదాచారు అందరు అభిప్రాయపడుతున్నారు.

పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎన్నిక జరిగినప్పుడు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి అభ్యర్థిత్వాన్ని బలపరచిన వారూ వ్యతిరేకించినవారూ తిరిగి ఇప్పుడు తమ తమ బలాబలాలను తేల్చుకోనే పరిస్థితికి అది దారితీయగలదని భయపడుతున్నారు.

ఒకవేళ వోటింగే జరిగితే ఈ అవధికార తీర్మానం పెద్ద మెజారిటీతోనే నెగ్గుతుందనే విషయాన్ని మళ్ళీ అందరూ అంగీకరించారు.

పార్లమెంట్ విశ్వాస ప్రకటన కోరాలని గ్రీక్ ప్రభుత్వ నిర్ణయం

ఏథెన్స్ జూలై 22 (ఎ. ఎఫ్. పి)

పార్లమెంట్ విశ్వాస ప్రకటన కోరడానికి తమ ప్రభుత్వం నిశ్చయించినట్టు ప్రధాని జార్జ్ పాపాండ్రియో నేడు ప్రకటించారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిన్న రాత్రి పెద్ద యెత్తున ప్రదర్శనలు జరిగాయి, ఈ ప్రదర్శనలప్రభావం విశ్వాస ప్రకటనను కోరడానికి తాము నిశ్చయించుకున్నట్టు నోవాస్ ప్రకటించారు.

రాజాంభీమవరంలో భూమి హద్దు తగాదా; నలుగురి అరెస్టు

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాదు, జూలై 22

విశాఖపట్నం జిల్లా రాజాంభీమవరం గ్రామంలో గత మంగళవారంనాడు ఇద్దరు భూస్వాముల మధ్య జరిగినకొట్లాటలో గాయపడిన ఎనిమిదిమందిలోనిడు మంది వెంటనే మృతి చెందారు మిగిలిన ఒకడు అస్పత్రిలో మృతి చెందాడు ఈ సందర్భంలో నలుగురిని పోలీసులు అరెస్టు చేసారు

భూమికి సరిహద్దులు నిర్ణయించడానికి చెరుకుచెట్లను కొట్టివేస్తున్న సమయంలో ఈ కొట్లాట జరిగినట్టు ఇక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి ప్రూ వివరాలతో అందిన వార్తలో తెలుపబడినది. చిత్రి నిమిత్తం ఆస్పత్రిలో చేర్చిన ఐదుగురిలో ఇద్దరి పరిస్థితి ఆందోళన కరంగావున్నట్టు వార్త తెలిపింది

గ్రామంలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి సాయుధ రిజర్వు పోలీసు నిలంచివున్నారు. చిట్టునూనిపోలీసు సూపరింటెండెంటు కొట్లాట జరిగిన స్థలానికి వెళ్ళినట్టున్నా వార్త లో పేర్కొనబడినది. భూమి హద్దుల విషయంలో గ్రామపంచాయతీ చేసిన నిర్ణయం వల్ల ఇద్దరు భూకామందులలో ఒకడు అసంతృప్తిచెంది పాయదులైన తన అనుయాయుల తోడ్పాటుతో రెండవ భూకామందుపైన అకస్మాత్తుగా కొట్లాటలపైన దౌర్జన్యం జరిపాడు.

గోవాసమస్య పైమైసూరు తొందర పడదని నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, జూలై 22 (యు ఎన్ ఐ)

గోవాసమస్య విషయంలో మైసూరు రాష్ట్రం తొందరపాటుతో కూడిన ఎటువంటి చర్యను గైకొనబోదని మైసూరుముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

గోవా సమస్యపై హైకమాండ్ వైఖరిలో మార్పు లేనిపక్షంలో, మైసూరు కాంగ్రెస్ ఏయే చర్యలు గైకొనగలదని ఒక విలేఖరి ప్రశ్నించగా ఓర్పుతో వ్యవహరించాలని శ్రీ నిజలింగప్ప అన్నారు.

భూభాగాలకు సంబంధించి రాష్ట్రాల మధ్య ఏర్పడ్డ వివాదాలను ఎన్నికల ద్వారా పరిష్కరించడ మన్న పద్ధతిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. గోవా భవితవ్యాన్ని నిర్ణయించడానికి ఎన్నికలు జరిపిన పక్షంలో, ఇదే మార్గాన్ని అనుసరించాలని రాష్ట్రాలు కోరడానికి అవకాశం ఉండలేదని అన్నారు.

ఒక్క సమావేశంలో కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు వెనుకటి నిర్ణయానికి భిన్నమైన నిర్ణయం గైకొనడం సాధ్యం కాగలదా అని మైసూర్ కాంగ్రెస్ నాయకులు సందేహిస్తున్నారు.

గోవా సమస్యను పురస్కరించుకొని చెలరేగిన ఉద్రిక్తతలను పరిష్కరించుకోగలదని మైసూరుముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

గోవా సమస్యపై గోవా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కోరికర్ అవలంబించిన వైఖరికి మైసూర్ కాంగ్రెస్ వైఖరికి మధ్యగల తేడాలను తొలగించేందుకు యునైటెడ్ గోవన్స్ పార్టీ ప్రతినిధులు ఇక్కడకు వచ్చారు.

వర్కింగ్ కమిటీ పరిశీలనకు పెక్కు తీర్మానాలు

బెంగుళూరు జూలై 22 (యు. ఎన్ ఐ)

కాంగ్రెస్ పోరాట విరమణ ఒప్పందంపై ఒక ముసాయిదా తీర్మానాన్ని శేషు ఇక్కడ సమావేశం కానున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పరిశీలిస్తుంది.

వియత్నామ్‌లో అమెరికన్ విమానాలు బాంబులు వేయడాన్ని ఖండిస్తూ యుద్ధ విరమణకు అనుకూలమైన పరిస్థితులు నెలకొనాలని సూచించే ఇంకొక తీర్మానాన్ని కూడా కమిటీ పరిశీలిస్తుంది. దేశ ఆర్థిక పరిస్థితిపై మరో తీర్మానాన్ని వర్కింగ్ కమిటీ పరిశీలనకు సమర్పిస్తారు. ఆహార సమస్య, విదేశమారక ద్రవ్య సమస్యగురించి కూడా ఈ తీర్మానంలో ప్రస్తావిస్తారు.

అధికార భాషపై పార్టీ కార్యవర్గం ఇదివరకు ఆమోదించిన తీర్మానాన్ని ఎ ఐ సి సి చర్చించే అవకాశం ఉన్నది

గోవా సమస్యను గురించి ఎటువంటి లోపాయికారీ ఒప్పందాలు వచ్చినప్పుడు జరిగిన ప్రదర్శనలను గురించి చర్చించేటప్పుడు ఈ విషయమై ముగిసిన తర్వాత కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయగలరని మాదనపడినట్టు తెలుస్తున్నది. అయితే పార్లమెంటరీబోర్డు సమావేశం లేదే జరగాలని మైసూర్ పి సి సి వత్తిడి చేయవచ్చు.

గోవా సమస్యపై గోవా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కోరికర్ అవలంబించిన వైఖరికి మైసూర్ కాంగ్రెస్ వైఖరికి మధ్యగల తేడాలను తొలగించేందుకు యునైటెడ్ గోవన్స్ పార్టీ ప్రతినిధులు ఇక్కడకు వచ్చారు.

పార్లమెంట్ విశ్వాస ప్రకటన కోరాలని గ్రీక్ ప్రభుత్వ నిర్ణయం

ఏథెన్స్ జూలై 22 (ఎ. ఎఫ్. పి)

పార్లమెంట్ విశ్వాస ప్రకటన కోరడానికి తమ ప్రభుత్వం నిశ్చయించినట్టు ప్రధాని జార్జ్ పాపాండ్రియో నేడు ప్రకటించారు.

ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిన్న రాత్రి పెద్ద యెత్తున ప్రదర్శనలు జరిగాయి, ఈ ప్రదర్శనలప్రభావం విశ్వాస ప్రకటనను కోరడానికి తాము నిశ్చయించుకున్నట్టు నోవాస్ ప్రకటించారు.

చైనా సరిహద్దులకు సమీపంగా అమెరికా యుద్ధవిమానాలదాడి

సైగాన్ జూలై 23 (ఎ పి)

అమెరికా యుద్ధవిమానాలు నేడు ఉత్తరవియత్నామ్‌లో చైనాసరిహద్దులకు అతి దగ్గరలో ఉన్న స్థావరాలపై బాంబులు వేసాయి.

సైగాన్‌కు తూర్పుకదలానికి చెందిన "శ్రీదర్ ఫీస్" సైనా సరిహద్దులకు 14 మైళ్ళ దూరం వరకు వెళ్లినట్టు అమెరికన్ సైనికాధికారి ఒకరు వెల్లడించారు

బాంబర్లు ఒక వంతెనను కూలి వేసాయి.

విమాన విధ్వంసక శతఘ్నులు తమ విమానాలను కూల్చివేయడానికి తీవ్రమైన కాల్పులు జరిపినవని అమెరికన్ పైలట్ లు తెలియజేసారు.

ఉత్తరవియత్నామ్‌లో సైనిక కార్యకలాపాలను గురించిన సమాచారం సేకరించడానికిగాను నూరు అమెరికన్ విమానాలు నిన్న 40 సార్లు ఉత్తరవియత్నామ్ పై విహరించాయని ఎ. ఎఫ్. పి. వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

వియత్నాంగ్ ఉపసంహరణ?

వియత్నాంగ్ దళాలను ఉత్తర వియత్నామ్‌లోకి ఉపసంహరించాలని ప్రెసిడెంట్ హోచిమిన్ ఉత్తర్వులు ఇచ్చినట్టు వియత్నామ్ ప్రెస్ ఏజన్సీ నేడు ఒక వార్తను ప్రచారం చేసింది వియత్నాంగ్ అధికారి ఒకడి వద్ద ఇందుకు సంబంధించిన సమాచారం దొరికినట్టు ఈ వార్తా సంస్థ తెలియజేసింది.

హోచిమిన్ వియత్నామ్ విప్లవకేంద్రం ఫంటకు వ్రాసినట్టు ఒకపత్రం ద్వారా వెల్లడైనదని మాస్ సేటుంగ్‌కు కూడా ఈ విషయం తెలియజేయడమైనదని పై పత్రంలో ఉన్నదని వియత్నామ్ వార్తాసంస్థ ప్రకటించింది

యుద్ధవిరమణలు ఇందుకుభిన్నంగా ఉన్నవని ఎ పి వార్తా సంస్థ ప్రకటిస్తున్నది వియత్నాంగ్ దళాల ఉపసంహరణ మాటలకు ఎంతమాత్

వచ్చే పంటల నుండి బియ్యానికి గరిష్ఠ ధర నిర్ణయించరాదు

వ్యవసాయ ధరల కమిషన్ సిఫార్సు

బెంగుళూరు, జూలై 22 (యు ఎన్ ఐ) వచ్చే ధాన్యంపంట తరుణంలో బియ్యానికి చట్టబద్ధమైన గరిష్ట ధర వుండకూడదని, ప్రొఫెసర్ వి. ఎల్. చాంద్ వాలా సిఫార్సుచేసినట్టు నిన్నటి రోజున ఇక్కడ విశ్వసనీయవర్గాలవల్ల తెలిసింది. ప్రొఫెసర్ చాంద్ వాలా వ్యవసాయ ధరల కమిషన్ అధ్యక్షుడు బియ్యానికి కనీస గిట్టుబాటు ధరను కొనసాగించాలని ఈ కమిషన్ సిఫార్సు చేసిందని తెలుస్తోంది ప్రభుత్వం బియ్యాన్ని సేకరించే సందర్భంలో నిర్ణీత ధరను అనుసరించాలని కూడా ఈ కమిషన్ నివేదిక ప్రాతిపదికపై ఆహార విధానాన్ని గురించి నేడుఇక్కడ జరిగే ముఖ్య మంత్రుల సమావేశంలో చర్చలు జరుపుతారు ముఖ్య మంత్రులందరికీ ఈ నివేదిక ప్రతులు పంపబడినాయి.

ప్రస్తుతపు బియ్యం నిలవలు కొనసాగడానికి ప్రొఫెసర్ చాంద్ వాలా కమిషన్ కార్యదర్శి శ్రీ ఎస్. సి. చౌదరి ముఖ్యత్వం వెల్లడించారు కాని ఈ ఈ కమిషన్‌లో మూడవ సభ్యుడైన ప్రొఫెసర్ కాకృష్ణ వచ్చే ధాన్యం పంట తరుణం నుండి బియ్యం నిలవలాలు పద్ధతిని రద్దు చేయాలని కోరుతూ తన అసమ్మతిని వ్యక్తం చేశారని తెలుస్తోంది.

మిగులురాష్ట్రాలనుండి ఎక్కువ బియ్యాన్ని సేకరించడానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రయోజనకరంగా వుంటుందనే అభిప్రాయంతో మండలాలవద్దకి కొనసాగాలని కొందరు సూచించారు.

ప్రొఫెసర్ కాకృష్ణ తన అసమ్మతి పత్రంలో, ధాన్యాన్ని ఎక్కువ సేకరించడంవల్ల, తరుగురాష్ట్రాలకు ఏర్పడే కష్టము భరించేయవలసిన బాధ్యత అధికమౌతుందని పేర్కొనిపట్టు తెలుస్తోంది.

మండలాల పద్ధతివల్ల తరుగు మిగులు రాష్ట్రాలలో ఏర్పరచవ్యాపారణంగా తరుగురాష్ట్రాలకు ఎక్కువ అసంతృప్తి కలుగుతుందని దేశంలోని మిల్లులపైన రైతులపైనకంటే "లెవీ" విధించాలని, చౌకడిపోల విధానాన్ని విస్తరణచేసి టప్పుచేయాలని ఈ కమిషన్ సిఫార్సుచేసింది.

వెయ్యి కిలోవాట ట్రాన్స్‌మిటర్ కైత్వరలో రష్యాతో ఒప్పందం

న్యూఢిల్లీ, జూలై 22 (యు ఎన్ ఐ) దేశంలోని వివిధ ప్రసారాలనుకూడా వృద్ధిపరచుటానికి ఇండియాలోనే ఒక వెయ్యికిలోవాట్ల ట్రాన్స్‌మిటర్‌ను మరికొందు 250 కిలోవాట్ల ట్రాన్స్‌మిటర్లను నిర్మించగలదని కేంద్ర సమాచార ప్రసారశాఖ మంత్రి శ్రీ మతి ఇందిరాగాంధీ నేడిక్కడ చెప్పారు

ఎ ఐ సి సి సమావేశంలో పాల్గొనడానికి బెంగుళూరు వెళ్తున్న శ్రీమతి ఇందిరాగాంధీ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ ట్రాన్స్‌మిటర్ల కొనుగోలుకు రష్యాతో త రలో ఒప్పందంపై సంతకాలు జరగగలవని అన్నారు.

ఈ ఒప్పందానికి సంబంధించిన ప్రాథమిక వ్యవహారాలన్నీ పూర్తయినాయని ఆమె చెప్పారు

ఆ ట్రాన్స్‌మిటర్లలో కొన్ని మార్పులు చేయాలని భారతీయ ఇంజనీర్లు సూచించారని ఆ విషయం ఇప్పుడు పరిశీలనలో ఉన్నదని ఆమె చెప్పారు.

ఆర్డర్ ఇచ్చినవాటి నుండి 18 నెలలలోగా సోవియెట్ యూనియన్ వాటిని సరఫరా చేయగలదని ఆమె అన్నారు

ఈ కొత్త ట్రాన్స్‌మిటర్ల కలకత్తా సమీపంలో తూర్పుమండలంలో నెలకొల్పుతారని మంత్రి తెలిపారు.

మరో వెయ్యి కిలోవాట్ల మీడియం వేవ్ ట్రాన్స్‌మిటర్ మరో 250 కిలోవాట్ల షార్ట్ వేవ్ ట్రాన్స్‌మిటర్ ఈ ట్రాన్స్‌మిటర్లను పశ్చిమ రంగంలో నెలకొల్పుతారని అన్నారు.

భట్టాచార్యతో చర్చలకు టి.టి.కె. బొంబాయిరాక

బొంబాయి, జూలై 22 (పిటిఐ) కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఢిల్లీనుండి విమానంలో నేడిక్కడికి వచ్చారు.

ఆయన రిజర్వుబాంక్ గవర్నర్ శ్రీ సి పి భట్టాచార్యతో దేశ ఆర్థిక పరిస్థితిని గురించి, ప్రత్యేకించి విదేశమారక ద్రవ్య పరిస్థితిని గురించి చర్చలు జరుపుతారు.

రేపు ఆయనబెంగుళూరు తిరిగివెళుతారు.

యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ సభ్యునిగా డి.ఎస్.రెడ్డి నియామకం

హైదరాబాద్, జూలై 22

విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ సభ్యునిగా, ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ శ్రీ డి.ఎస్ రెడ్డి నియమితులైనారు.

మిచిగన్ యూనివర్సిటీ ఫుల్ బ్రైట్ ప్రొఫెసర్, జెన్ యోగ్ బెలెన్‌స్కి ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజంశాఖలో అధ్యాపకులుగా చేరారు

మరొక ఫుల్ బ్రైట్ ప్రొఫెసర్ డబ్ల్యు ఎల్ హాల్టన్ ఉస్మానియా యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కాలేజీలో అధ్యాపకులుగా చేరారు

పాకిస్తాన్‌కు 150 వేల గెరిలా సైనికులు

రావల్పిండి, జూలై 22 (ఎ పి) పాకిస్తాన్ 150 వేల మంది గెరిల్లా సైనికులను సిద్ధపరచగలదని రక్షణశాఖ పార్లమెంటరీ కార్యదర్శి మహమ్మద్ కాసిం మలిక్ నేడు పాక్ జాతీయ అసెంబ్లీలో చెప్పారు. వీరిని పాకిస్తాన్ ముజాహిద్ దళం అంటారట

ఖైదీల మార్పిడి ఒప్పందం వార్తపై ఢిల్లీలో మౌనం

న్యూఢిల్లీ, జూలై 22 (పిటిఐ) కశ్మీర్ పోరాటంలో పట్టుబడిన ఖైదీలను తిరిగి మార్చుకోడానికి ఒప్పందం జరిగినదని కరాచీ నుండి వచ్చిన వార్త ఇక్కడ అధికారులు ధ్రువపరచటంలేదు.

ఈ విషయాన్ని గురించి పశ్చిమంగా ఒక అధికార ప్రతినిధి "అటువంటిదేమీ మాకు అందలేదు" అని అన్నారు.

వియత్నామ్ పరిస్థితిపై ఉన్నత సలహాదార్లతో జాన్సన్ సమాలోచన

వాషింగ్‌టన్, జూలై 22 (రాయిటర్)

అమెరికా అధ్యక్షుడు జాన్సన్. రక్షణశాఖ కార్యదర్శి రాబర్టు మక్‌నామరా, అమెరికా సేనాధిపతులు నేడిక్కడ వియత్నామ్ సైనిక పరిస్థితిపై చర్చలు ప్రారంభించారు.

వచ్చే వారంరోజులలో జాన్సన్ వియత్నామ్ సమస్యకే అధిక కాలాన్ని వినియోగించగలరని వైట్ హౌస్ ప్రతినిధి విన్న చెప్పారు

వియత్నామ్‌లో పర్యటించిన మక్‌నామరా తిరిగి వచ్చిన వెంటనే జాన్సన్ తమ రాజకీయ సైనిక సలహాదారులు గూఢచారి శాఖ ఉన్నతాధికారులతో చర్చలు ప్రారంభించారు

వియత్నామ్‌లో అమెరికా సేనలను పెంచుతున్న సమీకరణ చాలదు మక్‌నామరా సూచించగలరని, అధ్యక్షుడు జాన్సన్ ఆమోదమును అంగీకరించగలరని పరిశీలకులు భావిస్తున్నారు. అయితే ఆయన తొందరపడి నిర్ణయానికి రాలేరని అంటున్నారు.

కామరాజ్‌కు స్వాగతం

(1వ పేజీ తరువాయి)

శ్రీ కామరాజ్‌ను పుష్పమాలాలంకృతుని చేసారు.

సేవాదళ వలెంటిర్లు విమానాశ్రయంలో కాంగ్రెస్ అధ్యక్షునికి గౌరవ వందనం సమర్పించారు

శ్రీ కామరాజ్ విమానాశ్రయం నుండి ప్రభుత్వ అతిథి గృహానికి వెళ్ళారు ఆయనకు ప్రభుత్వ అతిథి భవనంలో వసతి ఏర్పాటు చేసారు

తొలి కార్యక్రమం ప్రకారం శ్రీ కామరాజ్ నేటి ఉదయమే ఇక్కడకు రావలసివుంది. కాని ఇండియన్ ఎయిర్ లైన్స్ సర్వీసు విమానం తిరువేంద్రంలో నిలబడిపోయినందున మద్రాసు నుండి శ్రీ కామరాజ్ ప్రయాణం ఆలస్యమైనది తదనంతరం, ఐ.ఎన్.సి. ప్రత్యేక విమానంలో శ్రీ కామరాజ్ మధ్యాహ్నం వచ్చారు.

మద్రాసులో వీడ్కోలు

మద్రాసు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ ఐ.ఎన్.సి ప్రత్యేకదళోటా విమానంలో నేటి మధ్యాహ్నం 2-45 గంటలకు ఇక్కడ నుండి బెంగుళూరుకు బయలుదేరారు.

అనేక మంది ప్రజలు విమానాశ్రయంలో శ్రీ కామరాజ్‌కు వీడ్కోలు చెప్పారు.

శ్రీ కామరాజ్ విమానంలో ఎక్కడానికి ముందు అనేక సంస్థల తరపున పలువురు కాంగ్రెస్ కార్యకర్తలుఆయనకు పూలమాలలు వేసారు.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. బి. సాహె. బీహార్ మంత్రులు శ్రీ ఎస్. కె. సింగ్, శ్రీఎస్.ఎన్. సిన్హా శ్రీ కాదు రాత్‌తో కలసి అదే విమానంలో బయలుదేరారు

నిజలింగప్ప ప్రభృతుల అశాభంగం

బెంగుళూరు జూలై 22 (పి.టి.ఐ) మద్రాసు- బెంగుళూరు విమానం నేటి ఉదయం ఇక్కడ విమానాశ్రయంలో దిగినప్పుడు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌కు స్వాగతం చెప్పడానికై మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప ఇతర ప్రముఖులు చేతులలో పూలమాలలతో నిలబడ్డారు. గౌరవ వందనం సమర్పించడానికి సేవాదళ వాలెంటిర్లు కూడా తీర్చి నిల్చున్నారు. వాళ్ళందుదళం సిద్ధంగాఉంది.

విమానం వచ్చి ఆగింది. విమానంలో నుండి కేంద్ర మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి శ్రీ పి. సి. సేన్ ఇతరులు ఒక్కొక్కరు బయటకు వచ్చారు. విమానంలోనుండి అందరూ దిగారు. కాని శ్రీ కామరాజ్ మాత్రం లేరు.

శ్రీ కామరాజ్ మధ్యాహ్నం రాగలరని శ్రీ పి. సి. సేన్ తెలియచేసినప్పటికి, కాంగ్రెస్ అధ్యక్షునికి స్వాగతం చెప్పడానికై వచ్చినవారందరూ ఆశాభంగంతో వెనుతిరిగి పోయారు,

త్రాగినస్థితిలో జీపు నడపగా 13 మంది గాయపడిన సంఘటన

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, జూలై 22

ఈ సాయంత్రం హనుమకొండ నుండి వరంగల్‌కు వస్తున్న ఐదు రిక్షాలను మూడు పైళ్ళను మహబూబాబాద్, ఆర్. డి. వో. కు చెందిన గవర్నమెంట్ జీపు సెంట్రల్ జైలు ఎదుట ఢీకొన్నది. ఈ ప్రమాదంలో గాయపడిన 18 మందిలో ముగ్గురి పరిస్థితి ఆందోళన కరంగా వున్నది.

డ్రైవరు త్రాగిన మైకంలోవుండి జీపును బహువేగంగా హనుమకొండ వైపునకు నడిపాడు. వరంగల్ పట్టణంలో జీపును రెండు రిక్షాలకు మోటి చాడు. గాయపడినవారిని చికిత్స నిమిత్తం ఇక్కడి యం. జి. యం. ఆస్పత్రిలో చేర్చారు. స్థానికులు, డ్రైవరును మ ట్వా డ పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించారు.

శాస్త్రి ఊరేగింపు రద్దు

(1వ పేజీ తరువాయి)

మంది విద్యార్థులు

కాలేజీ విద్యార్థులు నేడు తరగతులకు హాజరుకాలేదు.

జనం రాళ్ళు రువ్విన వలితం పోలీసు డిప్యూటీ కమిషనర్, అసిస్టెంటు కమిషనర్, మరి ముగ్గురు పోలీసు అధికారులు స్వల్పంగా గాయపడ్డారు.

శ్రీ శాస్త్రి కారు విమానాశ్రయం నుండి నగర పరిహద్దులలో ప్రవేశించినప్పుడు ఈ సంఘటన జరిగింది.

త్రివిటీ చర్చివద్ద గుమికూడిన జనంలోనుండి ఒక విద్యార్థి ముందుకు వచ్చి, శ్రీ శాస్త్రి కారుకుముందుగా వస్తున్న పైలట్ కారు పమీపిస్తుండగా రోడ్డుపై బోర్లపడుకున్నాడని అతనిని బలవంతంగా రోడ్డులోనుండి తీసుకు వెడుతుండగా జనంలోనుండి రాళ్ళు రువ్వడం ప్రారంభమైనదని పోలీసులు చెప్పారు

అమీదట పోలీసులు స్వల్పంగా లాఠీ ఛార్జీ జరిపి, జనాన్ని వెనకకు నెట్టారు పోవడానికి దారి కల్పించారు.

ఈ గలభా కారణంగా కొన్ని నిమిషాలపాటు ట్రాఫిక్ స్తంభించిపోయినది.

శ్రీ శాస్త్రిని విమానాశ్రయం నుండి రాజభవన్ వరకు 14 మైళ్ళ పొడవు మార్గంలో ఊరేగింపుగా తీసుకువెళ్ళాలని మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ భారీ పన్నాహాలు చేసినది. కాని గోవా సమస్యపై పార్లమెంటరీ బోర్డు గైకొనిన నిర్ణయం కారణంగా, నగరంలో ఆవేశాలు పెరిగిన కారణంగా ఊరేగింపు రద్దుచేశారు.

విమానాశ్రయంలో ప్రధాని భారత వైమానిక దళం ప్రత్యేక విమానంలో నుండి దిగగానే గవర్నర్ శ్రీ వి. వి. గిరి. ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆహ్వానసంఘాధ్యక్షుడు అయిన శ్రీ మహమ్మద్ అలీ, ఇతర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ సభ్యులు ఘన స్వాగతమిచ్చారు.

శ్రీ శాస్త్రికి పెక్కుపూల మాలలు వేశారు.

శ్రీ శాస్త్రి సేవాదళ వలెంటీర్లు సమర్పించిన గౌరవవందనస్వీకరించారు.

గోవా సమస్య గురించి వ్యాఖ్యానించాలని విలేకరులు కోరగా "నేనిప్పుడేమీ చెప్పదలచుకోలేదు" అని ఆయన అన్నారు.

బ్రహ్మపుత్రానదికి వరదలు

గౌహతి, జూలై 22 (పి.టి.ఐ) బ్రహ్మపుత్రానది వరద నీరు నేడు జోర్హాట్ జిల్లాలోని రంగాపారా, లోయేటి ప్రాంతాలలో ప్రవేశించినది 14 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

కొత్త రైల్వేమండలం పనులకు శంకుస్థాపన

(1 వ పేజీ తరువాయి)

వృద్ధిని ఆయన ప్రశంసించారు. రాష్ట్రాల అభివృద్ధికై రైల్వేలుకూడా శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతిసిద్ధమైన వనరులు ఉన్నాయని, రాష్ట్రపురోభివృద్ధికి కృష్ణా గోదావరి నదులు జాగాలోడ్డడగలవని ఆయన అన్నారు.

రైల్వేబోర్డు చైర్మన్ శ్రీ డి పి. జైజల్‌ను శ్రీ పాటిల్ ప్రశంసించారు.

సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మణ్యంరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పాటిల్ కార్యకూర్యదర్శి ముఖ్యమంత్రి అన్నారు. కొత్తరైల్వే మండలంలోనం అనేక సంవత్సరాలనుండి ఆందోళనచేస్తున్నప్పటికి శ్రీపాటిల్ రైల్వే మంత్రి అయినతరువాతనే కొత్త మండలము ఏర్పాటుపై చర్యలు గైకొనడం జరిగినదని, కొత్త రైల్వే మండలం ఏర్పాటు అవశ్యకతను ఆయన గ్రహించారని ముఖ్యమంత్రి అన్నారు.

సికిందరాబాద్ ప్రధాన కేంద్రంగా కొత్త రైల్వేమండలం ఏర్పాటు చేయాలనే అభ్యర్థన భాషా ప్రాతిపదికన చేయలేదని రైల్వేల పరిపాలనా సౌలభ్యం, ప్రయాణీకుల సౌకర్యాల అభివృద్ధి దృష్ట్యా మాత్రమే అవిధంగా కోరడం జరిగినదని ముఖ్యమంత్రి చెప్పారు.

పాటిల్‌తో చర్చలు

శ్రీ పాటిల్‌తోను రైల్వేఅధికారులతోను నేటి ఉదయం శాసన (ముఖ్యమంత్రి) శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి చర్చలు జరిపారని శ్రీప్రభాన్మనంద రెడ్డి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని రైల్వే స్టాప్‌పోర్టు సమస్యలనుగూర్చి చర్చించారు. రైల్వే అధికారులు శ్రీ పాటిల్, కూడా ఉదారమైన వైఖరినిఅవలంబించారని, సాగర్జునసాగర్ మీదుగా ఒంగోలు నికిందరాబాద్‌లకు రైల్వేమార్గం నిర్మాణానికై సర్వే జరిపించడానికి అంగీకరించారని ముఖ్యమంత్రి చెప్పారు.

బైలదిల్లా-కొవ్వూరు రైలుమార్గం

విశాఖపట్నంలో ఉక్కు కర్మాగార నిర్మాణం దృష్ట్యాను, ముడి ఇనుము ఎగుమతుల లక్ష్యం చేరడానికి దేశ అవసరాలదృష్ట్యాను కొత్తగూడెం మీదుగా బైలదిల్లా - కొవ్వూరు రైలు మార్గం నిర్మాణావశ్యకతను ముఖ్య మంత్రి వివరించారు.

దేశం ప్రయోజనాల దృష్ట్యాను, రాష్ట్ర అవసరాల దృష్ట్యాను జాతీయ పరిపాదనలను శ్రద్ధతో పరిశీలించవందుకు శ్రీ పాటిల్‌కు ముఖ్య మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు.

గోదావరిపై రైలురోడ్డు వంతెనను మంజూరు చేయడంపై, శ్రీ పాటిల్ ఆంధ్రప్రదేశ్ అభ్యర్థనను గట్టిగా సమర్థించారని, అందువల్లనే దానిపై ప్రధాని కూడా తక్షణ చర్య గైకొన్నారని ముఖ్యమంత్రి చెప్పారు.

మానవ రైల్వే మండలం కార్యాలయ భవనాల నిర్మాణానికి తక్షణ చర్యలు గైకొన్న అధికారులకు రైల్వే మంత్రివర్గానికి సెంట్రల్ రైల్వే జనరల్ మానేజర్ శ్రీ రతన్‌లాల్‌కు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలియచేశారు. రాష్ట్రప్రభుత్వం అన్ని విధాల సహకరించగలదని ఆయన హామీ ఇచ్చారు.

సిగ్నలింగ్ పరికరాల ఫ్యాక్టరీ

రైల్వేబోర్డు అధ్యక్షులు శ్రీ జైజల్ యీ సందర్భంలో మాట్లాడుతూ, ఆధునిక సిగ్నలింగ్ పరికరాల తయారికి సికిందరాబాద్‌లో ఒక ఫ్యాక్టరీ నెలకొల్పడంజరుగుతుందని చెప్పారు.

వాడాటికి పెరిగిపోతున్న అవసరాల దృష్ట్యారైల్వేలుఒక బృహత్తరఅభివృద్ధి కార్యక్రమాన్ని రూపొందించాయని ఆయన అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరచడంవల్ల పెరుగుతున్న అవసరాల దృష్ట్యాను, సెంట్రల్ రైల్వే, దక్షిణ రైల్వేలపై భారాలవత్తిడి తగ్గించడానికి పరిపాలనా సౌలభ్యంకోసమూ పాలనా సౌకర్యం పెంచడానికి యీ నూతన రైల్వే మండలం ఏర్పాటుచేయడం జరిగినదని శ్రీ జైజల్ చెప్పారు.

అంతకుముందు సెంట్రల్ రైల్వే జనరల్ మానేజర్ శ్రీరతన్‌లాల్, ముఖ్య అతిథులకు స్వాగతం చెప్పారు. మిక్కిలి ఆధునిక సౌకర్యాలతో యీ భవన నిర్మాణం జరుగుతున్నదని. లోన్లోని భారత రైల్వేల పరిశోధన, సమూనాల రచనసంస్థ ఈ భవనం సమూనాను రూపొందించినదని ఆయన చెప్పారు.

పార్లమెంటు సభ్యులు శ్రీమతి అమ్మన్నరాజా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలి ఉపాధ్యక్షులు శ్రీ రామాచార్ మాట్లాడుతూ. ఆంధ్ర ప్రదేశ్‌లోని మీటర్ గేజి మార్గాన్ని బ్రాడ్ గేజి రైలు మార్గంగా మార్చాలని విజ్ఞప్తి చేశారు.

సెంట్రల్ రైల్వే చీఫ్ - ఇంజనీర్ శ్రీ వి ఎస్. వేధేవందన వందన సమర్పణచేశారు.

సీనియర్ హిందీ పండితుల శిక్షణ కోర్సు

1965-66 గవర్నమెంటు ట్రైనింగు కాలేజీ, నెల్లూరు

దరఖాస్తులు తెరవబడిన తేదీ 16-8-1965 వరకు పొడిగించబడినది.

అర్హతలు

హిందీలో బి. ఏ లేక బి ఓ. ఎల్ డిగ్రీ; ఓరియంటలు టెక్నికల్ (హిందీ); లేదా ఇతర సంస్థలచే నడుపబడి బి. ఏ డిగ్రీకి సమానముగా అంగీకరింపబడిన ప్రవీణ, విద్వాన్, సాహిత్యరత్న, సాహిత్యాలంకార్ పరీక్షలవంటిపరీక్షలలో ఉత్తీర్ణత చెందియుండవలెను.

ఉపాధ్యాయులు తమ దరఖాస్తులను తాము పనిచేయు స్కూలు యాజమాన్యముద్వారా పంపుకొనవలయును. వారి దరఖాస్తులతో వారిని నియమించు అధికారిచే ఒప్పుదల పత్రము జతపరచవలెను.

ఈ ట్రైనింగుకాలము డ్యూటీగా భావించబడి పూర్తి జీతము పొందగలరు. టీచరు కానివారికి నెలకు రూ. 40లు స్టయిపండు లభించును.

యస్. కౌసల్య
ప్రిన్సిపాలు
నెల్లూరు,
16-7-65

రూ. 10 లకే రేడియో

బేటరీ సెల్సుతో పనిచేసే ట్రాన్సిస్టర్ పాకెట్ రేడియో. అన్ని భాగాలకూ గ్యారంటీగల ఇంపోర్టెడ్ రయారీ పంగీతం వార్తలు ఎక్కడైనా వినొచ్చు. ప్రతి కేంద్రము చక్కగా వినిపించే పూర్తి యివ్వబడును. మా కొత్తవధకం ప్రకారం రూ. 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు. పాకెట్ పోస్టేజీ రూ. 2-50 అదనం. తోలుకేసు ఉచితం వి. పి. పి. కి రాయండి. వస్తువితో పాటు వాపసు చేయబడును.

AMERICAN TRADING AGENCY,
Durgiana (N-24), Amritsar.

సాధ్యపడని వ్యాధులచే రక్తహీనులైన స్త్రీ పురుషులకు శుభవార్త!

ఈ దినమే తమ వశించిన శరీరము తిరిగి తమ పూర్వస్థిత శరీరమును పొందవలెనన్న విశ్వమనత కెక్కిన 24 పరిల అమృతము కల్గిన జాతీయ రాజాగారి ఆరోగ్యపు సంతృప్తి త్యోతి. కొత్త ఉత్సాహం పొందండి. వ్యాధి పరిహారము వల్ల వచ్చినట్టి నరే పనుసత్వానికి, హస్తగతత్వానికి ప్రత్యేక నూరుశాతము సమ్మకముతో చికిత్స పొందండి. వీర్యస్కలనము అపుళకి పొందండి. పరమాలు (పైల్స్) ఒకవారములో నివారణ. ఇంకా స్త్రీలకు బహిష్టు సంబంధమైన అనేక బాధలు ఇబ్బందులు దా. రాజాగారిచే పరిశీలించగలరు. అత్యుత్తమైన వైద్యబలతో నివ్వగలరు. విజయితో కూడా చికిత్స జరుపబడును. చికిత్స రహస్యముగా మంచబడును.

వేళలు: ఉ॥ గం 8 నుండి 1 వరకు సా॥ 4 నుండి 8 వరకు

రానా క్లినిక్
వై.యం.సి.ఎ. బస్ స్టాండుఎదుట
బాలాయణగూడ, హైద్రాబాద్

పాకిస్తాన్‌లో పరమనిరోధక చర్యలు

ఇండియాతో సంప్రదింపులు జరపాలని సూచన

రావల్పిండి, జూలై 22 (పిటిఐ)

హిమాలయ పర్వతాల్లో పుట్టి పడుతుండటంవల్ల పాకిస్తాన్‌లో వచ్చే వరదలను అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలగురించి. భారత - పాకిస్తాన్ మధ్య సంప్రదింపులు జరగాలని పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీలో పెక్కుమంది సభ్యులు కోరారు.

భారతదేశంనుంచి తగిన సహాయం లేనిదే, తూర్పు పాకిస్తాన్‌లో వరద నిరోధక చర్యలు తీసుకోవటం కష్టం అని వీరన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లో ఏటా వచ్చే వరదలు గురించి, ఈ అసెంబ్లీ చర్చిస్తుంది.

తూర్పు పాకిస్తాన్‌లోగత మేనెలలో పెద్ద తుఫానువల్ల పదిహేడు వేల మంది చనిపోగా, ముప్పది వేలగృహాలు కూలిపోయాయి.

బొంబాయిలో వర్షం తగ్గుదల

బొంబాయి, జూలై 22 (యు ఎన్.ఐ)

మూడు రోజుల గాలివాన తర్వాత బొంబాయి నగరంలో నేడు జాతావరణం తిరిగి మామూలుగా మారినది. నేటి ఉదయం నుండి వానలేదు.

నేటి ఉదయం 8-30 గంటలవరకు గత 24 గంటలలో బొంబాయి నగరంలో 85 మిల్లి మీటర్లు, శివారు ప్రాంతాలలో 105.5 మిల్లి మీటర్ల వర్షం పడినది.

ప్రభుత్వ రంగం పరిశ్రమల విదేశ మారక అవసరాలు

శ్రీ టి. ఎన్. సింగ్ సూచన

న్యూఢిల్లీ, జూలై 22 (యు ఎన్ ఐ) ప్రభుత్వ రంగంలో ఉన్నతమైన విదేశ మారకద్రవ్య ఇబ్బందులను తీర్చే నిమిత్తంలో ఎగుమతులను పెంచటానికి తీసుకోవలసిన చర్యల గురించి. పరిశ్రమల శాఖామంత్రి శ్రీ టి. ఎన్. సింగ్, సంస్థల ఉద్యోగుల మధ్య చర్చలు జరిగాయి.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, B.M.E.E., Editor: Gora Sastry.

రేడియో

శనివారం
24-7-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ 6-30 సు ప్రభాత సంగీతం. కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తి రంజని (విజయవాడనుండి రిలే) 6-55 మాతృముద్దావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత రవళి (భక్తిగీతాలు) 7-30 గానసుధ 7-45 మగం పంగీత్, లఘాపోర్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 విజయవాడవలె 8-30 విజయవాడవలె 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలకు (ఉర్దూ) 12-05 ప్రసార సమాప్తి 12-30 కార్మికులకార్యక్రమము 1-00 రేడియో కళాశాల 1-30 స్వరవల్లకి 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణసూచన. 2-10 ఉర్దూలో వార్తలు 2-20 నవాజ్ పహాల్ 3-00 కన్నడ శ్రోతలకు 3-15 మరాటీ శ్రోతలకు (పిల్లలకు) 3-30 బాలానందం 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 హైదరాబాద్ బి వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ బి వలె 7-30 చిత్రసీమ 7-45 అనుమానం; నాటిక 8-00 జాపూపే కవితాలు: 8-10 మగం పంగీత్ 8-20 ప్రసంగం (ఉర్దూ) 8-45 ఈమాసపు పాట 8-50 విరామ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 వాతావరణసూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాద్-బి

కడప

266.5 మీ (1130 కిలోహెర్జ్)

విశాఖపట్నం

322.6 మీ (980 కిలోహెర్జ్)

సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

(హైదరాబాద్ మాతృమే)

39.42 మీ (8555 కిలోహెర్జ్)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రభాత సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 వాతావరణ సూచన. ప్రసారసమాప్తి

42.05 మీ (7140 కిలోహెర్జ్) (హైదరాబాద్ మాతృమే)

మ॥ 11-45 వి తి శ్రీరామనవమి 12-05 ప్రసార సమాప్తి

12-30 హైదరాబాదు ఎవలె 2-01 ఎమ్, ఎల్, వసంతకుమారి 2-10 లలిత సంగీతం 2-30 నోరి భాగభూషణం వయొలిన్ 3-30 హైదరాబాదు వలె 4-00 ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోహెర్జ్)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 8-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 (గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎవలె 8-00 వేణు శ్రీరామశర్మ 8-45 హైదరాబాదు ఎ వలె 9-45 జానపద గేయాలు 9-30 హైదరాబాద్ ఎ వలె 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి జనగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ 6-30 సుప్రభాతం, ప్రసారవిశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 6-55 మాతృముద్దావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 ప్రాంజలి 8-30 వి.వి. కనకదుర్గ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాదు నుండి రిలే) 1-00 రేడియో కళాశాల (హైదరాబాద్ నుండిరిలే) 1-30 వార్తలుజాబ్యాళ్ళు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 (గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రముఖ భౌతిక శాస్త్రవేత్తలు 7-40 పల్లెపాట 7-45 వాటిక (హైదరాబాదునుండి రిలే) 8-00 కల్పలత- శ్రోతలకోరిన పాటలు 8-45 లలితసంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-